


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**వచ్చే మూడు రోజులు వానలే వానలు**

3



## మంత్రి లోకేష్‌కు అరుదైన గౌరవం

- స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వాములవ్వండి
- ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియా హైకమిషన్

అమరావతి (చైతన్య రథం): విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు శ్రీకారం చుట్టిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వాములవ్వాలంటూ మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ఆహ్వానం పంపింది. ఈమేరకు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈమేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్‌ను కోరింది. గత 20 ఏళ్లలో భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని, 2001లో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా 'ఎస్వీపీ'లో భాగస్వాములయ్యారని వెల్లడించింది. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.

# వచ్చేదంతా.. క్వాంటమ్ సేద్యమే!

2

ఆంధ్ర రాష్ట్రం -పూర్తి వ్యవసాయక ప్రాంతం. భారత వ్యవసాయ క్షేత్రంలో -విలక్షణ పాత్ర పోషిస్తోన్న ప్రాంతం కూడా ఆంధ్ర రాష్ట్రమే. పారిశ్రామికంగా రాష్ట్రం ఎంత పురోగమన దశలోవున్నా.. ఇక్కడి జీవనాధారం, ప్రగతి సూచికం వ్యవసాయమే అనడానికి సందేహించక్కర్లేదు. మారుతున్న కాలంలో -పారిశ్రామిక ప్రగతి లక్ష్యాలకు సమాంతరంగా సేద్యం వృద్ధినీ సాధించాలన్నది ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది. అయితే వాతావరణ అనిశ్చితి, నేల క్షీణత, నీటి కొరత, మార్కెట్ ఒడుదొడుకులు, పంట నష్టాలు.. సాగు రంగానికి సవాళ్లుగా నిలుస్తోన్న అంశాలు. ఈ సవాళ్లను అధిగమించేందుకు -రేపటి సాంకేతికతగా ఆవిర్భవిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగును ప్రయోగించి.. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన, ఆకాంక్ష కూడా!



## బిరబిరా కృష్ణమ్మ..



శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మ ఉప్పొంగి ప్రవహిస్తోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద పోటెత్తడంతో శ్రీశైలం డ్యాంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. దీంతో అధికారులు 10గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువనున్న నాగార్జున సాగర్‌కు 3,65,282 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,237 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు. కాగా ప్రస్తుతం 882.60 అడుగులకు చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీ. కాగా ప్రస్తుతం 202.5 టీఎంసీగా కొనసాగుతోంది.

## నిమజనోత్సవాల్లో అపశ్రుతి

- ఆర్గురి మృతిపై సీఎం విచారం
- క్షతగాత్రుల వైద్యానికి ఆదేశం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృతిచెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తూర్పుతాళ్లలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఊరేగింపులో ట్రాక్టర్ దూసుకుపోయిన ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. ఘటనపై సీఎం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు చింతలవీధి జంక్షన్‌లో వినాయక నిమజ్జనంలో ప్రమాదం చోటు చేసుకుని ఇద్దరు మృతిచెందారు. మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ ఘటనపైనా సీఎం విచారం వ్యక్తం చేస్తూ.. బాధితులకు వైద్య సాయంపై ఆరా తీశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.



మొగల్తూరు మండలం తూర్పుతాళ్ల వద్ద గణేష్ ఊరేగింపులో చోటుచేసుకున్న దుర్ఘటనలో గాయపడిన బాలుడు

## స్నేహానికి కట్టుబడి ఉన్నాం

**పరస్పర విశ్వాసం, గౌరవంతో ఇరు దేశాల ముందడుగు**

**చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీలో ప్రధాని మోదీ స్పష్టం**

**డ్రాగన్.. ఏనుగు.. ఒక్కటవ్వాల్సిన తరుణమిదే..**

**భారత్ -చైనా సంబంధాలపై అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్య**



11



## 18నుంచి ఏపీ అసెంబ్లీ సెషన్స్

2

## జగన్‌తో.. జర జాగ్రత్త!!

4

జగన్‌తో జాగ్రత్తగా ఉండాలంటూ -సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకే కాదు, రాష్ట్ర ప్రజలకూ పదేపదే చెప్తున్నారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన చంద్రబాబే ఇటీవలి కాలంలో అన్నిసార్లు జాగ్రత్తలు చెప్తున్నారంటే -కొన్ని క్షణాలు ఆగి ఆలోచించాలి.



# వచ్చేదంతా.. క్వాంటమ్ సేద్యమే!

**ఆంధ్ర రాష్ట్రం -పూర్తి వ్యవసాయక ప్రాంతం. భారత వ్యవసాయ క్షేత్రంలో -విలక్షణ పాత్ర పోషిస్తోన్న ప్రాంతం కూడా ఆంధ్ర రాష్ట్రమే. పారిశ్రామికంగా రాష్ట్రం ఎంత పురోగమన దశలోవున్నా.. ఇక్కడి జీవనాధారం, ప్రగతి సూచికం వ్యవసాయమే అనడానికి సందేహించక్కర్లేదు. మారుతున్న కాలంలో -పారిశ్రామిక ప్రగతి లక్ష్యాలకు సమాంతరంగా సేద్యం వృద్ధినీ సాధించాలన్నది ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది. అయితే వాతావరణ అనిశ్చితి, నేల క్షీణత, నీటి కొరత, మార్కెట్ ఒడుదొడుకులు, పంట నష్టాలు.. సాగు రంగానికి సవాళ్లుగా నిలుస్తోన్న అంశాలు. ఈ సవాళ్లను అధిగమించేందుకు -రేపటి సాంకేతికతగా ఆవిర్భవిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగును ప్రయోగించి.. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన, ఆకాంక్ష కూడా!**



ప్రపంచవ్యాప్తంగా -రవాణా, వాతావరణం, ఔషధ తదితర రంగాలలో కాలానుగుణంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఇప్పటికే క్వాంటం సాంకేతికత విస్తృత వినియోగంలో ఉంది. సాగు రంగానికీ దీనిని అనుసంధానించి.. కీలక ఆవిష్కరణలకు మార్గాలు చూపాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సమర్థించి తీరాలి. ఒక సమస్యకు ఒకే పరిష్కారాన్ని కాకుండా.. అనేక సమస్యలకు అనేకానేక పరిష్కారాలు సూచించగలిగే శక్తి -క్వాంటమ్‌ది. సేద్య రంగంలోని అనేక కఠిన సవాళ్లను ఉమ్మడిగా విశ్లేషించి.. అనేకానేక పరిష్కారాలను క్షణాలలో సూచించగలిగే ప్రత్యేక సాధనంగా -క్వాంటమ్ పరిజ్ఞానాన్ని చూడక తప్పదు. వ్యవసాయంలో నేల పరిస్థితి, వాతావరణ నమూనాలు, తెగుళ్ల ప్రవర్తన, మార్కెట్ శక్తులవంటి అంశాలన్నీ ఒకదానితో ఒకటి సంక్లిష్టంగా అనుసంధానమై ఉంటాయి. క్వాంటమ్ కంప్యూటర్లు వీటన్నింటినీ ఒకేసారి విశ్లేషించగలవు. ఒక పంట సీజన్‌ను సమగ్రంగా విశ్లేషించి విభిన్న రకాల పనులను అత్యంత నిక్కచ్చిగా పూర్తి చేయగలవు. ఏపీలో -తీరప్రాంత జిల్లాలు తుపాన్లకు గురవుతుంటాయి. రాయలసీమ కరవులను ఎదుర్కొంటోంది. పాడేరు, అరకువంటి గిరిజన ప్రాంతాలు సేంద్రియ సాగును అనుసరిస్తున్నాయి. కృష్ణ, గుంటూరు జిల్లాలు అధిక విలువైన పంటలకు కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. ఈ వైవిధ్యం ఏపీని క్వాంటం ఆధారిత పరిష్కారాలకు అనువైన పరీక్షా క్షేత్రంగా మార్చుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న రియల్ టైమ్ సేకరణ వ్యవస్థలు, ఈ-క్రాప్ రిజిస్ట్రేషన్, రైతుసేవా కేంద్రాల వంటి డిజిటల్ వ్యవస్థలూ ఇందుకు బలమైన పునాదిని అందిస్తున్నాయి. వ్యవసాయ వర్సిటీ, ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, శ్రీసిటీ, నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ వంటి సంస్థల తోడ్పాటూ దక్కుతుంది.

అనంతపురం, శ్రీకాకుళంవంటి జిల్లాల్లో వర్షాభావం రైతులకు పెద్ద సవాలు. క్వాంటమ్ ఆధారిత నమూనాలు స్థానిక వాతావరణం, నేలలో తేమ, పంటతీరును కొన్ని నెలల ముందుగానే విశ్లేషించగలవు. తద్వారా రైతులు సరైన పంటలను ఎంచుకునేలా, సరైన సమయంలో నాటడంతో పాటు కోతకు సిద్ధమయ్యేలా సాయపడతాయి. నేల రసాయన గుణాలను విశ్లేషించి.. నీరు, పోషకాల సరైన మోతాదులను సూచిస్తాయి. దీనివల్ల సాగు వ్యయాలు తగ్గుతాయి.

పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. దీర్ఘకాలంపాటు నేల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. ఐవోటీ డేటా, ఉపగ్రహ చిత్రాలు, క్వాంటమ్ ఆధారిత మెషీన్ లెర్నింగ్‌వంటి సాంకేతికతలన్నీ కలిసి తెగుళ్లు, చీడపీడలకు సంబంధించిన సంకేతాలను ముందుగానే గుర్తిస్తాయి. దీనివల్ల మిరప, అరటి, ద్రాక్షవంటి అధిక విలువైన పంటలను కాపాడుకోవచ్చు. రవాణాలో ఆలస్యం, నిల్వ కష్టాలు, మార్కెట్‌తో అనుసంధానంలో లోపాలవల్ల పండ్లు, కూరగాయల సాగులో గణనీయమైన నష్టం సంభవిస్తోంది. క్వాంటమ్ అల్గారిథమ్‌లు వేలకొద్దీ సరఫరా గొలుసు దృశ్యాలను రియల్ టైమ్‌లో విశ్లేషించి, అత్యంత సమర్థమైన మార్గాలను సూచించగలవు. మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యాన్నీ మెరుగు పరుస్తాయి. ఫలితంగా నష్టాలు తగ్గుతాయి.

ఏపీ వ్యవసాయ రంగంలో క్వాంటమ్ కంప్యూటింగును పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి అగ్రిటెక్, ఫిన్‌టెక్ మెషీన్లతో అనుసంధానించాలి. క్వాంటమ్ ఆలోచనలు పరిశోధన పత్రాలకే పరిమితంగాకుండా యాప్‌లు, ఆర్థిక సాధనాలు, బీమా ఉత్పత్తులు, స్టార్టప్‌ల ఆవిష్కరణలలో భాగంగా కావాలి. ప్రస్తుతం ఏపీలో వినియోగంలోవున్న డ్రోన్లు, నేల పరీక్ష కిట్లు, ఏఐ ఆధారిత సలహాలవంటి అగ్రిటెక్ సాధనాలకు క్వాంటమ్ కంప్యూటింగ్ మెరుగైన సామర్థ్యాలను జోడిస్తుంది. రియల్ టైమ్‌లో వాతావరణం, నేల, మార్కెట్ డేటా ఆధారంగా ఒక నేలకు నిర్దుష్ట విత్తన రకాన్ని సిఫార్సు చేస్తుంది. తెగుళ్ల రాకను అంచనా వేస్తుంది. డిమాండ్ అంచనాలు, ధరల సిమ్యులేషన్ ఆధారంగా పంట కోత సమయాన్ని నిర్ణయించడంలో సహాయ పడుతుంది. పంట బీమా ప్రీమియంలనూ నిర్దిష్టంగా లెక్కించవచ్చు. గత దిగుబడులు, భవిష్యత్ సమస్యలను పరిగణనలోకి తీసుకుని కిసాన్ క్రెడిట్ స్కోర్లను రూపొందించవచ్చు. మార్కెట్ ధరల అంచనా సాధనాలవల్ల పంటలను బలవంతంగా అమ్ముకునే అగత్యం రైతులకు తప్పుతుంది. ఇంజినీరింగ్ విద్యార్థులు, గ్రామీణ వ్యవసాయ ఔత్సాహికులు, క్వాంటమ్ సాంకేతికత, వ్యవసాయ, ఆర్థికరంగాల మేలుకలయికలో మేలైన ఆవిష్కరణలను సృష్టించే అవకాశం ఏర్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వ్యవసాయంలో క్వాంటమ్ సాంకేతికతలను వినియోగిస్తున్నాయి. నెదర్లాండ్స్‌లోని వాగెనింగెన్ వర్శిటీ క్వాంటమ్ ఆధారిత నేల, పశుసంవర్ధన సిమ్యులేషన్లపై కృషిచేస్తోంది. ఇజ్రాయెల్ నీటి కొరత, వ్యవసాయ ప్రణాళిక కోసం క్వాంటమ్ అంచనా నమూనాలను ఉపయోగిస్తోంది. ఇలాంటివాటినుంచి ఎంతో నేర్చుకోవచ్చు. స్టార్టప్‌ల సహకారంతో వాటిలో భాగస్వామ్యమూ పొందవచ్చు.

క్వాంటమ్ కంప్యూటింగును సాగురంగంలో ఆచరణాత్మక సాధనంగా తీర్చిదిద్దడానికి వ్యవసాయం, ఐటీ, ప్రణాళిక శాఖలు సంయుక్తంగా స్పష్టమైన లక్ష్యంతో ప్రత్యేక మిషన్‌ను నెలకొల్పాలి. విత్తన గ్రాంట్లు, మౌలిక సదుపాయాలు, క్వాంటమ్ ఆధారిత వ్యవసాయ సలహా వేదికలు, పంట రుణాలు, బీమా, పొలంనుంచి మార్కెట్‌కు క్వాంటమ్ ఆధారిత రవాణా సాధనాలపై పనిచేసే స్టార్టప్లను ప్రోత్సహించాలి. స్థానిక వాతావరణం, తెగుళ్ల తీరు, విత్తన చక్రాలపై రైతులకు తరతరాలుగా అపార అనుభవం, విజ్ఞానం ఉంటుంది. దీన్ని మరింత బలోపేతం చేయడానికి క్వాంటమ్ కంప్యూటింగ్ తోడ్పడుతుంది. ఏఐ ఆధారిత తెగుళ్ల హెచ్చరికలను రైతుల సంప్రదాయ పంటల పరిజ్ఞానంతో అనుసంధానించడం ద్వారా వ్యవసాయ పునరుజ్జీవనం సాధ్యమవుతుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నా, వ్యవసాయ సాంకేతిక పరిణామంలో ఏపీకి మెరుగైన భవిష్యత్తును సృష్టించే అవకాశాన్ని అందించగలదు.

### మరాఠా కోటా..హైదరాబాద్ గెజిట్..

## నిజాం ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఏముంది?



మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తోంది. మరాఠాలను కున్బీలుగా గుర్తించాలన్న ఆయన.. హైదరాబాద్, సతారా గెజిట్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ కూడా వీటిని అమలు చేయడంలో న్యాయపరమైన చిక్కుల పై అభిప్రాయాలను కోరుతున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో మరాఠా కోటా విషయంలో కీలకంగా మారిన ఈ హైదరాబాద్ గెజిట్ ఏమిటనే విషయంపై చర్చించుకుంటున్నారు. ఈ గెజిట్‌ను ఒకసారి పరిశీలిస్తే..హైదరాబాద్ గెజిట్ అనేది 1918లో నాటి నిజాం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు. అప్పట్లో హైదరాబాద్ రాష్ట్రంలో మరాఠా సామాజికవర్గం ఎక్కువగా ఉండేదని.. అయిన ప్పటికీ ఉద్యోగాలు, పాలనలో వారిని నిర్లక్ష్యం చేశారనే వాదన ఉండేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు నాటి నిజాం ప్రభుత్వం.. మరాఠా వర్గాన్ని 'హిందూ మరాఠాలు'గా గుర్తిస్తూ వారికి విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించింది. దీన్ని అధికారిక గెజిట్‌లోనూ పేర్కొంది. ఇదే హైదరాబాద్ గెజిట్‌గా ప్రాచుర్యం పొందింది. మరాఠా సామా జికవర్గం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉందని అధికారిక రికార్డుల్లోనే పొందుపరిచారని వాదిస్తున్న మరాఠా కోటా ఉద్యమకారులు.. చారిత్రక వాస్తవాల ఆధారంగా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహారాష్ట్ర జనాభాలో మరాఠాలు 28 శాతంగా ఉన్నట్లు ప్రభుత్వం గతంలో పేర్కొంది. వీరిని ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ) జాబితాలో చేర్చి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని జరాంగే డిమాండ్ చేస్తు న్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం కున్బీలుగా గుర్తించే విషయం పై సుప్రీంకోర్టు గతంలో కీలక వ్యాఖ్యలు చేసిందని చెబుతోంది. మరాఠాలు, కున్బీలు ఒకే వర్గం కాదని సర్వోన్నత న్యాయస్థానం చెప్పిన విషయాన్ని ధిక్కరించలేమని, ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సి ఉన్నందున చర్చలు జరిపేందుకు సిద్ధంగానే ఉన్నామని వెల్లడించింది.

## 18 నుంచి ఏపీ అసెంబ్లీ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 18నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్టు తెలుస్తోంది. 10 రోజులపాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. సెప్టెంబర్ 4న జరిగే కేబినెట్ భేటీలో.. అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేస్తారని అంటున్నారు. ఈ విషయాన్నీ గత నెలలలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో విశేష చర్చ జరిగే అవకాశముంది. రాష్ట్రంలోని ముఖ్యమైన అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల అమలుపైనా అసెంబ్లీలో ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రత్యేకంగా చర్చించే యోచనతో కూటమి ప్రభుత్వం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది పూర్తయిన సందర్భంగా.. పాలనపై సమగ్రంగా చర్చ జరుపుతారని తెలుస్తోంది.



**14, 15 తేదీల్లో తిరుపతిలో**

**మహిళా పార్లమెంటేరియన్ల సమావేశం**

సెప్టెంబరు 14, 15 తేదీల్లో తిరుపతిలో మహిళా పార్లమెంటేరియన్ల సమావేశం నిర్వహిస్తున్నట్టు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలనుంచి 300మంది మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనున్నదని వెల్లడించారు. సెప్టెంబరు 14న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, 15న ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరవుతారని వివరించారు.

# పెన్షన్ల పంపిణీకి నిధుల విడుదల

## కొత్తగా 7,872 మందికి వితంతు పెన్షన్లు - ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సెప్టెంబరు 1న 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసేందుకు రూ.2,746.52 కోట్లు గ్రామ, వార్డు సచివాల యాలకు విడుదల చేసిందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ లు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 7,872 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు సెప్టెంబ రు 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ.3.15 కోట్లు కూడా విడుదల చేశామని మంత్రి చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్స రానికి పింఛన్ల కోసం రూ.32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఏప్రిల్ నుంచి



సెప్టెంబరు 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి రూ.16,366.80 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం రూ.10 వేల కోట్లకు మించి కేటాయించడం లేదని తెలిపారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదా రుల ఇంటి వద్దే పెన్షన్ అందించడంతో పాటు వారి జియో -కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నామని అన్నారు. ముఖ్య మంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. వృద్ధులు, వితంతు వులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వంటి నిరుపేద, నిస్సహా య వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఒక ముఖ్యమైన సంక్షేమ పథకంగా అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది రాష్ట్రమేనని వివరించారు.

# గవర్నర్ హోదాలో వచ్చిన గజపతిరాజు



విజయనగరం (చైతన్య రథం): గోవా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా విజయనగరం జిల్లాలోని తన స్వగృహానికి పూసపాటి అశోక్ గజపతిరాజు చేరుకున్నారు. పూసపాటి దంపతులకు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా అధికారులు, పోలీసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఉన్నవారిని ఆప్యాయంగా పలకరించారు. గవర్నర్ హోదాలో తొలిసారిగా తన నివాసానికి వచ్చిన అశోక్ గజపతిరాజుని చూసి కుటుంబీకులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. గవర్నర్ అశోక్ గజపతిరాజుని శాలువతో సన్మానించారు. గజపతిరాజుతో ఎంపీ కలిశెట్టి సమావేశమై పలు విషయాలపై చర్చించారు.

# ఏపీకి ఉద్యోగ దశ!



**- చంద్రబాబు, లోకేష్‌ల కృషికి ఫలితం**

**- కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని స్పష్టం**

తెనాలి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేస్తోన్న కృషివల్ల రాష్ట్రంలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. వర్క్ ఫ్రమ్ హోంకు ప్రాధాన్యతనిస్తూ.. గ్రామస్థాయిలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వైకాపా పాలనలో గుంతలరోడ్లపై ప్రయాణం చేయలేక ప్రజలు ఇబ్బందులు పడేవారని, కూటమి ప్రభుత్వంలో కొత్తరోడ్లు వేశామని స్పష్టం చేశారు. అత్యధిక సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రంగా ఏపీని అభివర్ణించారు. వైకాపా హయాంలో ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతో త్వరలో భారీగా ఉద్యోగావకాశాలు ఏపీకి రానున్నాయన్నారు.

**రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, కందిపప్పు అందిస్తాం: నాదెండ్ల**

రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, గోధుమ పిండి, కందిపప్పు అందిస్తామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నెలంతా రేషన్ అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టే విప్లవాత్మక నిర్ణయాలు పేదల సంక్షేమం కోసమేనన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నట్టు నాదెండ్ల స్పష్టం చేశారు.

# మూడురోజులు వానలే

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



అమరావతి (చైతన్య రథం): పశ్చిమ బెంగాల్ ఒడిశా తీరాలను ఆనుకుని వాయవ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీనివల్ల వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో 3 రోజులపాటు అక్కడక్కడ మోస్తరునుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. తీరం వెంబడి గంటకు 40నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని సూచించారు. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రజలు చెట్లకింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ సూచించారు.

# టీటీడీ బర్డ్ ట్రస్ట్‌కు భారీ విరాళాలు



తిరుమల (చైతన్య రథం): తితిదేకు ఆదివారం భారీ విరాళం అందింది. తితిదే బర్డ్ ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.2.93 కోట్లు, ఆర్ఎస్ బ్రదర్స్ జ్యువెలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.110 కోట్లు విరాళంగా అందించాయి. ఈమేరకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్యచౌదరిలకు ఆయా సంస్థల ఎండీలు పొట్టి వెంకటేశ్వర్లు. సీర రాజమౌళి, టి ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీకుమారి సంబంధిత డీడీలను అందజేశారు. మరోవైపు నరసరావుపేటకు చెందిన జె రామాంజనేయులు శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షల విరాళం అందించారు.

# 'ఫేక్'ను ఉపేక్షిస్తే పెను ప్రమాదం!

రాజకీయాలకు రాచపుండువంటి జగన్‌రెడ్డి నయవంచక నాయకత్వంలో.. ఆంధ్రప్రదేశ్‌లో అల్లకల్లోలం సృష్టించడానికి చిల్లర కుతంత్రాలకు పాల్పడుతున్నాయి కొన్ని ముఠాలు. తామెందులోనూ.. అసురులకు తీసిపోమని నిరూపించుకుంటున్నారు అనుచరులు. తన రాకాసి గణాలన్నిటినీ పోగేసి ప్రభుత్వంపైకి ఉసిగొల్పి.. ఫేక్ వీడియోలు, ఫేక్ జీవోలతో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి పూనుకొన్నాడు జగన్. ఫ్యాను పార్టీ ఫేక్ వైరస్ శృతిమించింది. ఏవిధంగానైనా తిరిగి అధికారంలోకి రావడానికి ఏ గడ్డినైనా కరవడానికి సిద్ధపడుతోన్న వైనం కనిపిస్తోంది. మారీచుడిని మించిన మాయావితనంతో, జనాన్ని ఏమార్చే ప్రయత్నం నిరంతరం చేస్తూనే ఉన్నాడు జగన్. జగన్ ఫేక్ ప్రచారాలు అడ్డుకోకుంటే ఆంధ్ర భవిష్యత్తు మరోసారి అంధకారమౌతుంది. ఏది నిజమో? ఏది అబద్ధమో తెలుసు కోలేనంతగా దిక్కుమాలిన ఫేక్ వీడియోలు తయారుచేసి.. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలకు తెరతీస్తోంది జగన్ ముఠా. ఇప్పుడేకాదు మొదటినుండి ఫేక్ ప్రచారాలనే నమ్ముకుంది వైసీపీ. జగన్‌రెడ్డి జీవితమంతా ఫేక్ అన్నది ఆయన చర్యలు ద్వారా అర్థమవుతోంది. ఈ అడ్డమైన అబద్ధాల, ఫేక్ వీడియోలను, అరాచక అడ్డగోలురాతలను అడ్డుకోకుంటే.. జగన్ రాకాసి గణాల దురాగతాలకు అడ్డులేకుండా పోతుంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఫేక్ ప్రచారం చేస్తూ.. అప్రతిష్టకు పాల్పడుతున్న వైసీపీ విషపురుగులను ఏరెయ్యాలి. కొందరు ప్రబుద్ధులు ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై విష ప్రచారంగావిస్తున్నారు. ఇటువంటి ఫేక్ ప్రచారంపట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వంపై అసూయ, అక్కసుతో వ్యతిరేక దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్న వాళ్లపై చర్యలు తీసుకుని.. హద్దుల్లో ఉంచాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది.

మొన్నటి వరకూ రాజధాని అమరావతిపై విష ప్రచారం సాగించిన జగన్‌రెడ్డి పేటీఎం బ్యాచ్.. ఇప్పుడు కూటమి ప్రభుత్వ వ్యవహారాల్లోకి చొరబడింది. ఫేక్ జీవోలతో ప్రజల్లో గందరగోళం సృష్టించి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలను సరికొత్త పంథాలో సాగిస్తోంది. ఏకంగా ఫేక్ జీవో నకిలీ ఉత్తర్వులే సృష్టిస్తున్నారు జగన్ గ్యాంగు. నిన్నమొన్నటి వరకూ అమరావతిపైనా.. దివ్యాంగుల పింఛన్లపైనా అసత్య ప్రచారాలు సాగించిన వైసీపీ.. రెండు రోజుల క్రితం ఏపీ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ కంపెనీలు, కార్పొరేషన్లు, సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62నుంచి 65కు పెంచుతున్నట్టు నకిలీ జీవో నెంబరు 1575ను సృష్టించారు. పదవీ విరమణ వయసును 65 ఏళ్లకి పెంచిందంటూ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేలా జగన్‌రెడ్డి ముఠా తప్పుడు జీవోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ పేరుతో నకిలీ జీవో, వాస్తవ జీవోలను పక్కపక్కన పెట్టి వివరణ ఇచ్చింది తప్ప.. తప్పుడు జీవోలు సృష్టించిన వారిపై ఎలాంటి కఠిన చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వంలోకి చొరబడి తప్పుడు జీవోలు సృష్టించి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నా.. కఠిన చర్యలు లేకపోవడంతో జగన్‌రెడ్డి ముఠాకి ప్రభుత్వమంటే భయం లేకుండా పోతుంది. ఈమధ్య రాజధాని అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం సాగించి.. ప్రకాశం బ్యారేజీ గేట్లు ఊడిపోయి విజయవాడ నగరం మునిగిపోనుందని తప్పుడు కథనాలు రాసినా.. కూటమి ప్రభుత్వం ఇంకా సహనాన్నే ప్రదర్శిస్తోంది. దాని ఫలితంగా తాము ఏంచేసినా ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో జగన్ ముఠా రెచ్చిపోతోంది. ఎక్కడో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోలను పోస్టుచేసి.. దాన్ని విజయవాడలో జరిగినట్టు చూపించినా.. అమరావతి ఎప్పటికీ ఆంధ్రుల రాజధాని కాలేదని ఫేక్ పోస్టులుపెట్టినా, దళిత మహిళకు దూరంగా నిలబడిన అగ్రవర్ణ మహిళ చెంబుతో నీరు పోస్తున్నట్లున్న వీడియోను పోస్టు చేసి.. అమరావతిలో అసమానతలంటూ వైసీపీ గ్యాంగ్ ప్రచారం సాగించినా.. కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. ఇలాంటి ఫేక్ వీడియోల వల్ల ప్రజల్లో ప్రభుత్వం అప్రదిష్టను మూటగట్టుకునే ప్రమాదం లేకపోలేదు. అధికారం దక్కలేదన్న అక్కసుతో క్రూరత్వం మరింత పెరిగిపోయింది జగన్ శిబిరంలో. ప్రజాస్వామ్యంలో జగన్‌వంటి రాజకీయాసురుడిని ప్రజలు చూసి వుండరు. రాజకీయ కక్ష సాధింపులకు తాము దూరమని సీయం చంద్రబాబు చెప్పడం రాజకీయ పరిణితిగానే చూడాలి. కానీ ప్రభుత్వంపై అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తూ చేటుచేస్తున్న వారిని వదిలిపెడితే రాష్ట్రానికే ప్రమాదమని కూటమి హితం కోరేవారు చర్చించుకుంటున్నారు.

**- నీరుకొండ ప్రసాద్**



# జగన్‌తో.. జర జాగ్రత్త!!

జగన్‌తో జాగ్రత్తగా ఉండాలంటూ -సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకే కాదు, రాష్ట్ర ప్రజలకూ పదేపదే చెప్తున్నారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన చంద్రబాబే ఇటీవలి కాలంలో అన్నిసార్లు జాగ్రత్తలు చెప్తున్నారంటే -కొన్ని క్షణాలు ఆగి ఆలోచించాలి. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌కు విపక్ష హోదా కూడా దక్కలేదన్నది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అలాగని -జగజ్జెంత్రీ విషయంలో ఉదాసీనంగా ఉండకూడదన్నది ముఖ్యమంత్రి మాట. ఎందుకూ అంటే -క్రిమినాలజీలో ఆరితేరిన జగన్‌రెడ్డి రాజకీయం రొటీన్‌కు కాస్త భిన్నం. అలవోకగా అబద్ధాలు చెప్పడంలో ఆయన దిట్ట. జగన్ మనస్తత్వాన్ని అంచనా వెయ్యడం రాజకీయాలలో తలపండిన ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం కాలేదు. ఎంత పెద్ద నేరం చేసినా దానిని ఎదుటివారిపైకి సమర్థంగా నెట్టడం జగన్‌రెడ్డి వంటబట్టించుకున్న ప్రత్యేక లక్షణం. రాక్షస మూకలను చేరదీసి.. వైసీపీ అనే రాజకీయ పార్టీ పేరిట రాష్ట్రంలో స్వైర విహారం చేసి.. ఇప్పుడు ఆ మూకను బతకనివ్వకుండా కూటమి సర్కారు దాడులకు తెగబడుతోందని సులువుగా చెప్పేయడం జగన్‌కే సాధ్యమైంది. జగన్ నయవంచక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో అల్లకల్లోలం సృష్టించడానికి కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడిన ఘట్టాలు రాష్ట్ర ప్రజలకు తెలీంది కాదు. అరాచకాలలో జగన్ నేర్పరి. నేరంచేసి దాన్ని ఎదుటివారిపై నెట్టేయడం ఆయన సహజ నైజమని గ్రహించారు కనుకే.. ముఖ్యమంత్రి చంద్రబాబే ప్రతి సమావేశంలో జాగ్రత్తలు చెప్పాల్సి వస్తుంది. చంద్రబాబు జాగ్రత్త హెచ్చరికలు పార్టీ నేతలకే కాదు, మరోసారి మోసపోవద్దని ప్రజలకూ చెప్తున్నదే!

ముఖ్యమంత్రి హోదా వెలగబెట్టిన జగన్‌రెడ్డి.. ఇంత దిగజారి మాట్లాడటం, ప్రవర్తించడాన్ని చూసి జనం ఛీ కొడుతున్నారు. గతంలో ఇంతటి గతిమాలిన రాజకీయాలు చేసిన ఏ వ్యక్తినీ చూడలేదనీ మాట్లాడుకుంటున్నారు. గత నెలలో నెల్లూరు జిల్లా పర్యటనలో జగన్ మాటలు విన్న ఎవరైనా ఇలా అనుకోవడంలో అతిశయోక్తి ఏమీ ఉండదు. ఇటువంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటానికి అర్హుడేనా? అన్నదే ప్రశ్న. మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చెయ్యడంపై కొత్త కథ అల్లడం జగన్‌కే సాధ్యమైంది. వాస్తవాలు బయటపడితే పరువు పోతుందన్న ఇంగితం కూడా లేకుండా.. ఎప్పుడో 53 ఏళ్ల కిందట కాలేజీ గొడవల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పుతో కొట్టాడని, ఆ కక్ష తీర్చుకోవడానికే ఇప్పుడు అతని కొడుకు మిథున్‌రెడ్డిని అరెస్టు చేశారని జగన్‌రెడ్డి చెప్పిన కథ సినిమాల్లో కూడా చూడం. మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్‌రెడ్డి ప్రమేయం, పాత్రపై ఆధారాలు లేకుండా అరెస్టు చెయ్యడం సాధ్యమా? ముఖ్యమంత్రి హోదా వెలగబెట్టిన జగన్‌కు ఆమాత్రం జ్ఞానం ఉండదా? ఇంగితంలేని ఇటువంటి పచ్చి అబద్ధాలు ప్రచారం చేయడం జగన్‌కే సాధ్యమని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. ఆమధ్య -చంద్రబాబు, పెద్దిరెడ్డి 1972లో ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో వేర్వేరు గ్రూపులకు నాయకత్వం వహించేవారని, రెండు యూనియన్ల విద్యార్థుల మధ్య జరిగిన గొడవల్లో చంద్రబాబుపై పెద్దిరెడ్డి చేయి చేసుకున్నాడంటూ సాగించిన తప్పుడు ప్రచారం -జగన్ సహజ నైజానికి పరాకాష్ట కాకపోదు. 'చంద్రబాబు యూనివర్సిటీలో మంచి స్కాలర్. మంచి ఎకనమిస్ట్ కూడా. ఎవరితోనూ గొడవలు పెట్టుకొనే మనస్థత్వం కాదు. కాలేజీ రోజుల్లోనే చంద్రబాబు మంచి నాయకుడు. అటువంటి వ్యక్తిపై జగన్‌రెడ్డి చిల్లర వ్యాఖ్యలు చేయడం.. జగన్ తన స్థాయిని తానే బయటపెట్టుకున్నట్టయ్యింది' అంటూ ఆనాటి ఘట్టాలకు సాక్షి ప్రొఫెసర్ సుబ్రమణ్యానాయుడు కుండబద్ధలు కొట్టడం జగన్‌కు చెంపపెట్టు.

గట్టిగా మూడేళ్లు కళ్లు మూసుకొంటే కూటమి కనిపించదంటూ జగన్ నోరు పారేసుకోవడమూ అతని స్థాయిని అతనే దిగజార్చుకుంటున్నట్టు. ఏడాది కింద జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎవర్ని ఎగరగొట్టారో అందరికంటే జగన్‌కే బాగా తెలుసు. చంద్రబాబు ఎగిరిపోయే నాయకుడు కాదు, ప్రజలను ఎదిగించే నాయకుడంటూ ప్రజలే తీర్పు చెప్పినా.. జగన్ వాస్తవ ప్రపంచలోకి రాలేకపోవడం వైసీపీ చేసుకున్న ఖర్మ. చంద్రబాబును ఎగరగొట్టాలని చూసిన ఎందరో ఎగిరిపోయారన్న విషయం జగన్‌రెడ్డి గుర్తెరగాలి. చంద్రబాబు యోధాను యోధులతో రాజకీయంగా తలపడిన వ్యక్తి. ఆయన సమర్థత, విలువ తెలియాలంటే రాజకీయ మరుగుజ్జు జగన్ ముందు చరిత్ర చదువుకోవాలి. చెన్నారెడ్డి, అంజయ్య, జనార్ధన్‌రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్యలాటి ఉద్దండుల నుంచి ఇప్పటి వ్యర్థ ప్రేలాపకుల వరకూ చంద్రబాబు పోరాటం సాగిస్తూనే ఉన్నారు. ఇన్నేళ్ళుగా అటువైపు అంతమంది మారితే, ఇటువైపు చంద్రబాబు ఒక్కడే నిలబడి పోరాటం చేస్తున్నారు. ఎవరు ఎగిరిపోయిన నాయకులో చరిత్ర చదువుకోని జగన్ చెప్పడం -దెయ్యాలు వేదాలు వల్లించడంలాంటిదే. ఆనాడు వాజపేయి, అద్వానీ, జ్యోతిబసు, బిజూ పట్నాయక్, వీపీ సింగ్, దేవీలాల్, దేవగౌడ, గుజ్రాల్‌వంటి ఎందరో ఉద్దండులతో కలిసి పనిచేసిన నాయకుడు చంద్రబాబు. చివరకు సైకో మనస్తత్వం కలిగిన జగన్‌రెడ్డి వంటి అరాచక వ్యక్తితో రాజకీయం చేయాల్సి రావడం రాష్ట్రం చేసుకున్న దురదృష్టం. ఆ విషయాన్ని ఇటీవలి కాలంలో చంద్రబాబే అనేక సందర్భాలలో ప్రస్తావించడాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే.. బాబు దృష్టిలో జగన్ పిపీలకమన్న విషయాన్ని చెప్పక చెప్పడమే. గతంలో చంద్రబాబును ఫినిష్ చేస్తామని ప్రగల్భాలు పలికిన వారు కూడా ఏమైయ్యారో జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. ఒక్కసారి అధికారమిస్తే.. 30 ఏళ్ళు అధికారంలో వుంటానని ఎగిరెగిరిపడిన జగన్‌రెడ్డి ఎగిరిపోయి.. ఇప్పుడు ఎక్కడ వున్నాడో ప్రజలకు తెలీంది కాదు. నోరుందని మిడిసి మిడిసిపడిన ఎందరో నేతలకు కాలం ఎలాంటి సమాధానం చెప్పిందో, చెబుతుందో చరిత్ర చదువుకోని జగన్‌లాంటి వాళ్లకు తెలిసే అవకాశం ఉండదు, అది వేరే విషయం!

ఇక పరామర్శల పేరిట జగన్‌రెడ్డి సాగించిన, సాగిస్తోన్న అరాచకాలకు హద్దులేకుండా పోయింది. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది పరామర్శల్లో జగన్‌రెడ్డి ప్రవర్తనే పెద్ద ఉదాహరణ. జగన్ నేరమనస్తత్వంతో అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి పర్యటనల్లో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. గుంటూరు పర్యటనలో జగన్ కారుకిందే పడి సింగయ్య మృతి చెందాడు. జగన్ కారు కింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే, కేసులో నిందితుడిగావున్న జగన్ సింగయ్య కుటుంబాన్ని ఇంటికి పిలిపించుకుని, లోకేశ్ కోటి రూపాయలు ఇస్తానని ఆశ చూపారంటూ ఆమెతో తప్పుడు ఆరోపణలు చేయించారు. జగన్ బాబాయి వివేకానందరెడ్డి హత్య విషయంలోనూ జగన్ క్రిమినల్ ఆలోచనతో సొంత బాబాయ్‌ను గొడ్డలితో నరికేసిన కేసును గుండెపోటుగా చిత్రీకరించారు. తర్వాత వాస్తవాలు బయటకు రావడంతో నేరాన్ని అప్పటి ముఖమంత్రి చంద్రబాబుపై నెట్టి రాజకీయ లబ్ధి పొందాడు జగన్. తాజాగా మామిడి, పొగాకు రైతుల పరామర్శ పేరుతో జగన్ ప్రజలను ఎంత పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారో చూసాం. ఒక సామాన్య రైతుని బెదిరించి రెండు ట్రాక్టర్లను గుంజుకొని వాటిలోని కాయలన్నిటినీ ఆయన కళ్ళముందే రోడ్డుపై పోసి మామిడి కాయలను ట్రాక్టర్‌తో తొక్కించి రైతులకు న్యాయం చెయ్యరా? అంటూ దీర్గాలు తీసిన టెంపరి జగన్‌రెడ్డి. అయిదు నెలల క్రితం గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి కార్యకర్తలతో ఇష్టారీతిన మిరప బస్తాలను ఎక్కి తొక్కించి రైతుల కష్టాన్ని కాళ్ళతో తొక్కించారు. నల్ల బర్లీ పొగాకు కొనేందుకు ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చి కొనేందుకు మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించింది. అయినా పొగాకు రైతుల పరామర్శ పేరుతో ప్రకాశం జిల్లా పోయి పొగాకు బేళ్లను వైసీపి కార్యకర్తలతో తొక్కించారు. పొగాకు కొనే దిక్కులేదని రోత పత్రికలో రాతలు రాయించారు. అట్లాగే ఇటువంటి క్రిమినల్ నేరగాడు ప్రజాధనాన్ని ఎంత పకడ్బందీగా స్వాహా చేస్తారో దానికి మద్యం స్కాంలో వెలువడుతున్న వాస్తవాలే ఉదాహరణ. జగన్ నైజం జనానికి తెలిసింది కనుకే -గత ఎన్నికల్లో దారుణ పరాభవ ఫలితాలిచ్చారు. ఆ విషయం ఇంకా జగనే జీర్ణించుకోవడం లేదు. అదీ అసలు ట్రాజెడీ!

- మహాదేవ

# జిన్‌పింగ్‌తో భేటీలో.. ఉగ్రవాదం అంశాన్ని లేవనెత్తిన మోదీ

**- ఇరుదేశాల సంబంధాలపైనా ఏకాభిప్రాయం**

**- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ**





చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ చర్చల సందర్భంగా ప్రధాని మోదీ సీమాంతర ఉగ్రవాద సమస్యను లేవనెత్తినట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ తెలిపారు. భారత్, చైనాల దీర్ఘకాలిక అభివృద్ధి కోసం ఇరుదేశాల నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు చెప్పారు. మోదీ, జిన్‌పింగ్ చర్చల వివరాలను మిస్త్రీ ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ఇరు దేశాధినేత లు తమ తమ సూత్రాలను ప్రస్తావించారని, భవిష్యత్ కార్యకలాపా లకు ఇవి మార్గనిర్దేశం చేస్తాయన్నారు. స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు ఇరుదేశాల్లోని 2.8 బిలియన్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయనే ఏకాభిప్రాయానికి వచ్చినట్లు చెప్పారు. "ప్రధాని మోదీతో చర్చల సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాల ను మరింత మెరుగుపరిచేందుకు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ పలు సూచనలు చేశారు. సంబంధాలు సజావుగా కొనసాగాలంటే సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత అవసరమని ప్రధాని మోదీ సైతం స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు ఒకరికొకరు మద్దతు గా నిలవాలని పిలుపునిచ్చారు. ఇరుదేశాల మధ్య విభేదాలు వివా దాలుగా మారేందుకు అవకాశం ఇవ్వకూడదని నేతలు అంగీకరిం చారు" అని మిస్త్రీ వెల్లడించారు. సరిహద్దుల్లోని పరిస్థితులు ఇరుదేశాల సంబంధాలను ప్రభావితం చేస్తాయన్నారు. సరిహద్దు వెంబడి శాంతి, ప్రశాంతతలను కాపాడుకోవడం భారత్-చైనా సంబంధాలకు బీమా పాలసీ లాంటిదని పేర్కొన్నారు. షాంఘై సహకార సంస్థ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిన్‌పింగ్- మోదీ సమావేశ మయ్యారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ భారత్- చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమన్నారు. ఇరుదేశాల్లోని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామని చెప్పారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఎస్‌సీవో భేటీ సందర్భంగా మాల్దీవులు అధ్యక్షుడు మొయిజ్జు, ఈజిప్టు ప్రధాని ముస్తఫా మాడాలీ, నేపాల్ ప్రధాని కేపీ ఓలీ, బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ తదితరులను ప్రధాని మోదీ కలిశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, (చైతన్యరథం0: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. ఆదివారం జియ్యమ్మవలస మండలం చినమేరంగి, బీజేపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు నూతనంగా ఏర్పడిన పాలకవర్గాల ప్రమాణ స్వీకార మహెూత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమానికి కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. పీఏసీఎస్‌లకు నూతనంగా ఏర్పడిన అధ్యక్షులు డైరెక్టర్లు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ రుణాలు సక్రమంగా అందజేయాలన్నారు. చినమేరంగి సొసైటీ అధ్యక్షునిగా రెడ్డి బలరాం స్వామి నాయుడు, డైరెక్టర్లుగా సిరిసిబిల్లి శంకర్రావు, రెడ్డి రామినాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపురం సొసైటీ అధ్యక్షునిగా ద్వారపురెడ్డి సోములు మాస్టారు, డైరెక్టర్లుగా బంకుపల్లి నర్సింగరావు, వావిలాపల్లి అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చినమేరంగి సీఈవో సామల పోలిరాజు, బీజేపురం సీఈవో చీపురుపల్లి తిరుపతి, సిబ్బంది, ఎంపీపీ బొంగు సురేష్, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు, వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఎం సత్యం నాయుడు, వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు జి శ్రీరామ్మూర్తి నాయుడు, దాసరి రామారావు నాయుడు, లంక గోపాలం, మజ్జి చంద్రమౌళి, బొత్స సూర్య ప్రకాశరావు, రాగాల అప్పలకొండ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వారణాసి శివకుమార్, చినమేరంగి సొసైటీ మాజీ అధ్యక్షులు అల్లు ఈశ్వరరావు, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా స్త్రీశక్తి విజయోత్సవం



## పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణరావు తదితరులు

చీడికాడ, (చైతన్యరథం): మండల కేంద్రంలో నియోజవర్గ స్థాయి స్త్రీ శక్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల నియోజవర్గం శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ముందుగా స్థానిక శివాలయం దగ్గర నుండి ఏర్పాటుచేసిన భారీ ర్యాలీతో సభ వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు గవిరెడ్డి రామానాయుడు, నాలుగు మండలాల కూటమి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, మహిళా నాయుకులు, కార్యకర్తలు మహిళా సోదరీమణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం

## నూతన పాలకమండలి చైర్మన్, వైస్ చైర్మన్,సభ్యుల ప్రమాణ స్వీకారంలో: ఎమ్మెల్యే కోండ్రు, ఎంపీ కలిశెట్టి





రాజాం, చైతన్యరథం): మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం మహెూత్సవంలో రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌తో పాటు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ముందుగా రాజాం శ్రీ పోలిపల్లి అమ్మవారి ఆలయంవద్ద మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు, ఎంపీకి, ఏఎంసీ నూతన పాలక మండలికి ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానుతో కలిసి, భారీ సంఖ్యలో ర్యాలీ గా మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు వెళ్లారు. వేల సంఖ్యలో పాల్గొన్న అభిమానులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అభివాదం చేసారు. నూతన పాలక మండలి చైర్మన్ గురవాణ పార్వతి, వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి ,ఏఎంసీ పాలక మండలి సభ్యులు గురవాన ధనుంజయరావు, ఎలకల దుర్గా ప్రసాద్, తమ్మినేని ఝాన్సీ, జి జగన్ మోహన్, బోనుల రమణమ్మ, ఎడ్ల అసిరి నాయుడు, కేత శంకర్, పొన్నాడ భీమేశ్వర రావు, జి వి జగన్ బాబు, డబ్బాడ కృష్ణ, లెంక పార్వతి, గుడివాడ చిన్నం నాయుడు మార్కెట్ యార్డు వద్ద ప్రమాణం చేసి, బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు ముఖ్యమంత్రి చంద్రబాబు సముచిత స్థానం కల్పిస్తారని స్పష్టం చేశారు. మూడు పార్టీల కలయికతో బలమైన మార్కెట్ యార్డు కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ ఆధ్వర్యంలో యార్డ్ కూడా అంతే బలోపేతం కావాలని సూచించారు.జిల్లాలోని అన్ని ఏఎంసీల కంటే ముందంజలో రాజాం ఏఎంసీ ముందువరుసలోఉండాలని ఆకాంక్షించారు.ఆ పదవికి వన్నె తేవాలని ఎమ్మెల్యే కోండ్రు పేర్కొన్నారు.తనపై పూర్తి విశ్వాసం ఉంచి మార్కెట్ యార్డుకు ఛైర్మన్ గా నియమించిన పార్టీ అధిష్టానానికి రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కు మార్కెట్ యార్డు చైర్మన్ గురవాణ పార్వతి, లచ్చుభుక్త ధనలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సమస్యలే లేకుండా చేసేందుకు యార్డు తరుపున కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు,మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు, కోండ్రు జగదీష్, గురవాణ నారాయణ రావు,కిమిడి అశోక్ కుమార్,గట్టి భాను, పిన్నింటి మోహన రావు,దూబ ధర్మారావు, మహేష్, వల్లూరి గణేష్,సమతం శ్రీను, లచ్చుభుక్త కృష్ణమూర్తి, అప్పల నాయుడు, కోటగిరి నారాయణ రావు, యూ పి రాజు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# కవులు లేని ప్రపంచమే లేదు

## తెలుగు భాషను కాపాడు కోవాలి ఎమ్మెల్యే బగ్గు పిలుపు

నరసన్నపేట, (చైతన్యరథం): నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం, రచయితల వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవులు లేని ప్రపంచం లేదన్నారు. ఆంధ్రుల మాతృభాష తెలుగు ఎంతో ప్రఖ్యాతి కలిగిన ప్రాచీన భాష అని అన్నారు. ప్రపంచ నలుమూలల నుంచి ఎందరో మహానుభావులు చేత కీర్తించబడిన తెలుగును కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం రచయితలు వేదిక సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించి అందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం బమ్మిపాటి గౌరీ శంకర్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కవులు, రచయితలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ....

## కోలాటం మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట, (చైతన్యరథం): బొద్దాం పంచాయతీ పరిధిలోని కొత్త బొద్దాం గ్రామంలో కొలాటం బృందం మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమంలో ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. 2024 ఎన్నికల ప్రచారం హామీల్లో భాగంగా కొత్త బొద్దాం గ్రామానికి చెందిన రాధాకృష్ణ కొలాటం బృందానికి చీరలు ఇస్తానని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు ఆదివారం వారందరికీ తన చేతులు మీదుగా చీరలు అందించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ప్రజలు తమ సమస్యలను విన్నపించుకున్నారు. వాటన్నింటినీ పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనపురెడ్డి శ్రీను,కోట్ని బంగారు నాయుడు, మంగు నాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జోన్-2
కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమండ్రి, ఏలూరు
చైతన్యరథం

# ఘనంగా ఎన్టీఆర్, గౌతు లచ్చన్న విగ్రహాల ఆవిష్కరణ

## పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



పాకాల, (చైతన్యరథం): డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గొప్ప స్వతంత్ర సమరయోధుడని, పోరాట పటిమగలిగిన ఉద్యమకారుడని చంద్రగిరి శాసనసభ్యుడు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న, టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలను ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ లు ప్రారంభించారు. ఆదివారం తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలంలోని చిగరపల్లిలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న, కృష్ణాపురంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో జన్మించారన్నారు. చిన్నతనం నుండే అమితమైన దేశభక్తి అలవర్చుకొని స్వాతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొనేవాడన్నారు. చిన్న వయస్సులోనే ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొని అనేక సార్లు జైలు జీవితం కూడా గడిపారని పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీరంగా శిష్యుడుగా వ్యవసాయ ఉద్యమాలలో పాల్గొని పోరాటాలు చేశారన్నారు ఇండియన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కార్మికుల హక్కులు, అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారు.హరిజన,గిరిజన రక్షణ యాత్రలు నిర్వహించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిని కొనియాడారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించేలా ఎన్నో



ఉద్యమాలు చేసి బీసీల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహన్, మండల ఈడిగ సంఘం అధ్యక్షుడు ఊటుకూరు శ్రీనివాసులు, గోపి,కుమార్, జిల్లా కమిటీ అధ్యక్షుడు వెంకటముని బాబు, సుధాకర్, చిన్న దొర, రాష్ట్ర ఈడిగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

## అంగన్‌వాడీ ఆయాలకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపు

శ్రీకాకుళం, (చైతన్యరథం): విధుల్లో చేరి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని నూతనంగానియమితులయిన అంగన్‌వాడీ ఆయాలకు ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. అంగన్‌వాడీ ఆయాలకు నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీకి వచ్చే మహిళలకు, బాలింతలకు, చిన్నారులకు మంచి సేవలు అందజేయాలని సూచించారు. ఎవరి పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని, మీరు అందించే సేవలే మిమ్మల్ని నలుగురిలో గుర్తింపునిస్తాయని చెప్పారు. ప్రభుత్వం మహిళాభ్యుదయానికి కట్టుబడి ఉందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ పోస్టులకు ఎందరో పోటీ పడి ఉంటారని వారందరిలో మీకు మాత్రమే ఈ ఉద్యోగం వచ్చిందంటే అది మీ ప్రతిభ మాత్రమేనని చెప్పారు. ఈ సందర్భంగా యాత వీధి పొన్నాడ శ్రీ దుర్గ, రాచకట్ల వీధి గుండాల చందన , కస్పా వీధి కల్లేపల్లి సింధుజ, శ్రీశైన వీధి ఎం సంతోషిలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉంగటి రమణ, రాయపల్లి అర్జున, అంబటి లక్ష్మీరాజ్యం, చవిటిపల్లి గోవిందరావు, నాగేంద్రయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎంఆర్‌ఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీ నాయన

బొబ్బిలి, చైతన్యరథం): నియోజకవర్గంలో కొందరు ప్రజల ఆరోగ్యసమస్యలు, వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే బేబినాయన కృషి చేశారు. సీఎం చొరవతో నిధులు మంజూరయ్యాయి. సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బేబినాయన ఆదివారం బొబ్బిలి కోటలో బొబ్బిలి మండలం పణుకువలస, పక్కి గ్రామాలకు చెందిన లబ్దిదారులు. బొబ్బిలి మండలం పణుకువలస గ్రామానికి చెందిన అమరాపు సత్యవతి (క్యాన్సర్) రూ5.9,150 లు, పక్కి గ్రామానికి చెందిన చిట్టి రూపావతికి రూ1,00,227 లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీశక్తి పథకం బంపర్ హిట్

## మండపేటలో మహిళల నీరాజనం : మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హర్షం



మండపేట, (చైతన్యరథం): సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అంటూ మహిళలు నీరాజనం పలికారు. స్త్రీ శక్తి పథకంపై మండపేట బస్టాండ్ వద్ద నిర్వహించిన సభకు నియోజకవర్గం నలుమూలల నుండి వేల సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. స్త్రీలు పెద్ద ఎత్తున తరలిరావడంతో బస్టాండ్ ప్రాంతం కిక్కిరిసిపోయింది. దీంతో స్థలం సరిపోక మహిళలు సమీప ప్రాంతాల్లో సర్దుకోవాల్సి వచ్చింది. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సభాధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పలువురు మహిళలు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబును ప్రశంసలతో ముంచెత్తారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ ౦హిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వడంతో పాటు మహిళలకు వివిధ పదవుల్లో అధిక ప్రాధాన్యత, రాజకీయ రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. ఆయన తరువాత చంద్రబాబు అదే దారిలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. పలు పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు విశేష కృషి చేశారన్నారు. తల్లికివందనం, ఉచిత గ్యాస్, స్త్రీ శక్తి, మహాశక్తి ఇలా ప్రతి పథకంలోనూ మహిళలను ప్రధాన భాగస్వాములు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల పాలిట వరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మహిళల పట్ల ఎంతో గౌరవమర్యాదలు కనబరుస్తారని, అటువంటి వ్యక్తి మన ఎమ్మెల్యే కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తనను నాలుగుసార్లు ఎమ్మెల్యే గా వరుసగా గెలిపించిన ప్రజలందరికీ పాదాభివందనం తెలియజేశారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల్లో భాగంగా పింఛన్లు అందరికీ మూడు నెలలు వెనక్కి వెళ్ళి మరీ ఇచ్చారన్నారు. మూడు వేలు ఉండే దివ్యాంగుల పింఛను ను 6 వేలు చేయడం జరిగిందన్నారు. పింఛన్లు నిమిత్తం ఏటా 192 కోట్లు ఒక్క మండపేట నియోజకవర్గం నుండే ఖర్చు అవుతున్నట్లు చెప్పారు. 38,435 మంది లబ్ధిదారులకు గానూ 335 మందికి అనర్హులుగా గుర్తిస్తూ వాస్తవాలను నిరూపించుకోమని నోటీస్‌లు ఇవ్వగా ఖాళీగా ఉన్న వైసీపీ నేతలు దానిపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 2 వేల పింఛనును 3 వేలు పెంచడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ పెంచుకుంటూ పోతానని చావు తెలివితేటలు ప్రదర్శించాడని, అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి చావు దెబ్బ కొట్టారన్నారు. అలాగే ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను రద్దు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ప్రజలు సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ళ సూచించారు. ఐదేళ్లు పాటు ప్రజలు నెల నెల కట్టే విద్యుత్ బిల్లును బ్యాంక్ లకు కడితే ఆ తరువాత 20 ఏళ్ల పాటు విద్యుత్ బిల్లు కట్టాల్సిన పని లేదన్నారు. గతం లో మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరిలో కలపాలని కోరినా గత పాలకులు పట్టించుకోలేదని, అయితే ప్రజల కల నెరవేర్చే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం లో తనదని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఎనిమిదిన్నర లక్షల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. అన్నా కెంటిన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అన్నం పెడుతున్నారన్నారు. అయితే గతం లో మన




దౌర్భాగ్యం కొద్ది అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఈ పథకాన్ని దుర్మార్గంగా రద్దు చేశారన్నారు. మండపేట లో కొంత మంది నాయకులు వారి ప్రభుత్వ హయాంలో చేసిందేమీ లేకపోయినా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు మాత్రం పేర్లు పెడుతున్నారన్నారు. ఒకప్పుడు చంద్రబాబు హైద్రాబాద్ ను అభివృద్ధి చేస్తే ప్రస్తుతం అది తెలంగాణా రాష్ట్రం మొత్తాన్ని మోస్తుందని, అలాగే అమరావతి అభివృద్ధి జరిగితే ఆ ప్రభావం రాష్ట్రం అంతటా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ, మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా పురుషోత్తమపట్నం గణపయ్య ఊరేగింపు

**విగ్రహం ఊరేగింపు ట్రాక్టర్ నడిపి, గణపతి విగ్రహాన్ని నిమజ్జనానికి సాగనంపిన ప్రత్తిపాటి**

**ఒకేరోజు గంగమ్మ చెంతకు తరలిన 33 గణేశ విగ్రహాలు**



చిలకలూరిపేట, (చైతన్యరథం): గణపయ్య నిమజ్జనం కూడా పవిత్రమైన కార్యమేనని, స్వామివారిని ఇన్నిరోజులు ఎంత భక్తి శ్రద్ధలతో పూజించామో, అంతే శ్రద్ధతో గంగమ్మ ఒడికి చేర్చాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ శివార్లలోని పురుషోత్తమపట్నంలో నేడు ఒకేసారి నిమజ్జనానికి సిద్ధమైన 33 వినాయక ప్రతిమలను దర్శించుకున్న ప్రత్తిపాటి.. ప్రతి విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి నమస్కరించుకున్నారు. పురుషోత్తమపట్నం గ్రామస్తులు ఏటా ఆనవాయితీ ప్రకారం ఊరిలోని వినాయక విగ్రహాలను ఒకేసారి నిమజ్జనానికి తరలించడం మంచి సంప్రదాయమని ప్రత్తిపాటి కొనియాడారు. గ్రామస్తులు అందరూ గణేశచతుర్థిని కట్టుబాట్లతో జరుపుకోవడం నిజంగా అభినందించాల్సిన విషయమన్నారు. విఘ్నేశ్వరుని ఊరేగింపులో పాల్గొన్న ప్రత్తిపాటి స్వయంగా ట్రాక్టర్ నడిపి, గ్రామస్తులు, భక్తుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం గ్రామస్తులు, వినాయక మండపాల నిర్వహణ కమిటీల సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. నిమజ్జనోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, తెలుగుయువత అధ్యక్షుడు గట్టినేని విజయ్ సాయి, బత్తినేని శ్రీనివాసరావు, తోట సత్యం, తేలప్రోలు రామ్మూర్తి, నాగబాబు, బైరా కోటేశ్వరరావు, కళ్యాణ్ పాల్గొన్నారు.



# గణపతి ఉత్సవాల్లో హీరో నారా రోహిత్

**పాల్గొన్న ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, సుందరకాండ యూనిట్ సభ్యులు**

గుంటూరు, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని విద్యానగర్లో ఎంఎంకే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షష్టమ(6వ) గణపతి మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన గణేశుని మండపంలో ప్రముఖ సినీహీరో నారా రోహిత్, సుందరాకాండ టీం సభ్యులతో కలసి ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ సుందరకాండ చిత్రం విడుదలైన సందర్భంగా హీరో నారా రోహిత్‌కు చిత్ర యూనిట్ సభ్యులకు శభాకాంక్షలు తెలిజేశారు. అలాగే గణనాధుని ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం చల్లని పాలన కొనసాగిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. ప్రజలందరి జీవితాలలో విఘ్నాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మన్నవమోహనకృష్ణ కాంక్షించారు. నారా రోహిత్ మాట్లాడుతూ తనకు ఘనంగా స్వాగతం పలికిన మన్నవ మోహన కృష్ణకు కృతజ్ఞతలు తెలియజేసారు. అదే విధంగా సుందరాకాండ చిత్రాన్ని ఇంతగా అందరిస్తున్న ప్రేక్షక దేవుళ్ళకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండ

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య**



నందిగామ, చైతన్యరథం): పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్స్‌లో రూరల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వైద్య సంఘాల సమైక్య ఆంధ్రప్రదేశ్ అనుబంధ సంస్థ రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఆరోగ్య సమాజానికి గ్రామీణ వైద్యులే శక్తి అని అన్నారు. గ్రామాల్లో వైద్య సేవలు అందించడం ఒక పవిత్రమైన కర్తవ్యమని" ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో గ్రామీణ వైద్యుల పాత్ర అమూల్యమని, అతి చిన్న వ్యాధి నుంచి ప్రాణాపాయ పరిస్థితి వరకు తొలిసారిగా అందుబాటులో ఉండేది వీరే అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో మీరు చూపుతున్న త్యాగం, సేవాభావం అభినందనీయమని ఆయన తెలిపారు. కొత్త తరం వైద్యులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి గ్రామీణ ప్రజలకు మరింత మేలుచేసే విధంగా ముందుకు రావాలని సూచించారు. అలాగే, ప్రజల ఆరోగ్య చైతన్యాన్ని పెంచేందుకు ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, నిరంతర వైద్య పర్యవేక్షణ నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రజల కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని" హామీ ఇచ్చారు.




తిరుపతిలో వినాయక నిమజ్జన మహోత్సవంలో రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్, జి నరసింహ యాదవ్ మనవరాలు జయశ్రీ యాదవ్

# మహిళల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళల పాలాభిషేకం, పాల్గొన్న మంత్రి సుభాష్**

రామచంద్రపురం, (చైతన్యరథం): రాష్ట్రం లో ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా,ఆర్థికంగా పైకి తీసుకొచ్చి, వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయం అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనతో ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ ద్రాక్షారామంలో నియోజకవర్గస్థాయి "స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకం సక్సెస్ సమావేశం" నిర్వహించారు. తొలుత కూటమి ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పలు సంక్షేమాలపై పలువురు మహిళలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏడాది తిరగకుండానే 90 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసారన్నారు. కుటుంబ వ్యవస్థలో ముఖ్య భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల రూపాయల భారం పడుతుందని, ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. ముఖ్యంగా బాలురతో పాటు, బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా తల్లికి వందనం పథకం అని, పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇవ్వడం జరుగుతుందని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి అమలు చేశారని, పథకం అమలు తర్వాత మహిళల ప్రయాణ సంఖ్య 40 శాతం నుంచి అనూహ్యంగా 67 శాతానికి పెరిగిందని, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం సాగించవచ్చు అన్నారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందిని, రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తూతున్నారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం వారికి లభిస్తుందని తెలిపారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబంలో ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుందన్నారు. అలాగే దీపం -2 పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పేద మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందిని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున వీర మహిళలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






జోన్-4 (ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు) చైతన్యరథం

# ఆయకట్టు రైతులకు అన్యాయం చేశారు

## వైసీపీ ప్రభుత్వం, మాజీ మంత్రి కాకాణిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం



సర్వేపల్లి, (చైతన్యరథం): కోడూరు చెరువు పైభాగంలో సాగుచేసిన పైర్లు చూస్తే ఆనందంగా ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పెన్నార్ డెల్టాలో భాగమైన మన ప్రాంతంలో కాలువల ఆధారంగా పంటలు సాగుచేస్తామన్నారు. ఎన్టీఆర్, నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పుణ్యాన మనకు 78 టీఎంసీల సామర్థ్యమున్న సోమశిల జలాశయం అందుబాటులోకి వచ్చిందన్నారు. 4700 ఎకరాల ఆయకట్టు కోడూరు చెరువు కింద సాగవుతోందన్నారు. చెరువు పైభాగంలో 1500 ఎకరాలను కోడూరు, ఈదూరు, విలుకానిపల్లి, మాచర్లవారిపాళెం, ఆములూరు రైతులు సాగుచేసుకుంటారన్నారు. ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా ఇక్కడ పంట పెట్టుకుంటారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ చెరువు నిండా నీళ్లు పెట్టి 1500 ఎకరాల్లో పంట లేకుండా చేశారని విమర్శించారు. ఆయకట్టు సాగుకు ఎంత నీరు అవసరమో, అంత నీరు నిల్వ చేసుకుంటే ఇబ్బంది లేదన్నారు. అవసరాలకు మించి నింపారన్నారు. కాలువల ఆధారంగా పంటలు సాగు చేసే మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు నీరు విడుదల చేస్తారన్నారు. ఎకరా, అరెకరా సాగు చేసుకునే సన్నకారు రైతులు ఏడాది ఒక పంట కూడా పెట్టుకునే పరిస్థితి లేకుండా చేయడం బాధాకరమన్నారు. 1500 ఎకరాల్లో 6 వేల పుట్ల దిగుబడి కోల్పోయారన్నారు. 6 వేల పుట్ల అంటే రూ.10 కోట్ల రాబడి, రూ.6 కోట్ల వరకు ఆదాయం లేకుండా పోయిందన్నారు. ఐదేళ్ల పాటు సుమారు రూ.30 కోట్ల ఆదాయాన్ని రైతులు నష్టపోయారని వివరించారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు ఇలాంటి పరిస్థితి తేవడం బాధాకరమన్నారు. కోడూరు కాలువ సిస్టమ్‌ను బాగు చేయడానికి గతంలోనే నేను రూ.9 కోట్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. అప్పట్లో ఉమ్మడి ఏపీ మంత్రులుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, మండవ వెంకటేశ్వరరావును తీసుకొచ్చి కోడూరు చెరువుతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామన్నారు. చెరువు కట్టను ఎంతో పటిష్టంగా తీర్చిదిద్దామన్నారు. వైసీపీ పాలనలో మట్టి వ్యాపారం కోసం చెరువును గుంతలమయంగా మార్చారన్నారు. కట్టను బలహీనంగా చేసేశారన్నారు. ఆయకట్టు రైతులు మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఒక ఎకరా కూడా ఆయకట్టులో ఎండకూడదన్నారు. అదే సమయంలో అనవసరంగా నీటిని నిల్వ చేసి ఎగువ రైతులను ఇబ్బంది పెట్టడం కూడా సరికాదన్నారు. 1500 ఎకరాలను ఐదేళ్లు ఎండబెట్టిన వాళ్లకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. మానవత్వం లేకుండా ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడమెందుకని విమర్శించారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే వందల కోట్ల విలువైన భూముల రికార్డులను మార్చేశారన్నారు. ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా ఎగువ ప్రాంతంలోని రైతులు ఒక్క పంట పండించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. రైతుల విషయంలో మా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందన్నారు. అదృష్టవశాత్తు సోమశిల జలాశయంలో నీటినిల్వ 62 టీఎంసీలు దాటింది. కండలేరులోనూ 36 టీఎంసీలు ఉన్నాయన్నారు. వచ్చే సీజన్‌లో 7 లక్షల ఎకరాల్లో పంట పండించుకునే అవకాశం లభించిందన్నారు.




# వీఆర్ హైస్కూల్ మార్పు ఓ అద్భుతం

## రాష్ట్ర సలహాదారు సతీష్‌రెడ్డి హర్షం
## మంత్రి నారాయణ తో కలిసి పాఠశాలను సందర్శన

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో వీఆర్ హైస్కూల్లో చూస్తే అద్భుతంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జాతీయ భద్రతా సలహా మండలి సభ్యులు గుండ్ర సతీష్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని వీఆర్ హైస్కూలును రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్ కలిసి ఆయన హైస్కూల్‌ను సందర్శించారు.. మంత్రి నారాయణ ఎంతో అద్భుతంగా పాఠశాల రూపురేఖలు మార్చేశారన్నారు. పాఠశాలను చూసి ఇంతలా ఉంటుందని ఊహించలేదన్నారు.. కార్పొరేట్ వసతులతో పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను బోధిస్తున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు మంత్రి నారాయణ దత్తత తీసుకోవడం ఎంతోమందికి స్ఫూర్తి దాయకమని తెలిపారు. మంత్రి నారాయణ ఒక విజన్ ఉన్న విద్యావేత్త అన్నారు. మంత్రి నారాయణ స్ఫూర్తితో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులను దత్తత తీసుకోవాలని తెలిపారు. వీఆర్ హైస్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మంత్రి నారాయణ ప్రత్యేక కృషితోనే వీఆర్ హైస్కూల్‌కు పూర్వ వైభవం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీరావు, వీఆర్ హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్రావు, సిబ్బంది, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వానికి మద్దతివ్వండి

## రూ. 50 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్




వింజమూరు, (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలాన్ని మినహాయించి, ఏడు మండలాలకు సంబంధించిన 39 మంది బాధితులకు సుమారు 50 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పంపిణీ చేశారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి ఆదివారం బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకొని ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వైద్యం అందని వారికి సీఎం సహాయ నిధి నుండి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి అందరం అండగా ఉండాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని మీరందరూ తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు గూడా నరసారెడ్డి, సిహెచ్ బయన్న, మధు మోహన్ రెడ్డి, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు పోలుబోయిన చంద్రబాబు నాయుడు, యారవ కిష్టయ్య, సర్పంచ్ పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, బొజ్జ నరసింహులు, నల్లి పోగు రాజా, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, తదితరులు ఉన్నారు.



# కొట్టాయపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా వెంకటేశ్వర్లు

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు

వింజమూరు, చైతన్యరథం): ఉదయగిరి మండలం కొట్టాయపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా గడ్డం వెంకటేశ్వర్లు నూతనంగా ఎంపికయ్యారు. ఆ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు ఆదివారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఎమ్మెల్యే కాకర్ల సురేశ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్లుగా ఎంపికైన బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చోళ్ళవీడులో రూ. 1.22 కోట్ల అభివృద్ధి పనులు

## ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): రాచర్ల మండలం, చోళ్ళవీడు గ్రామ పంచాయతలో గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి



రూ. 1,22 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా రూ. 43.60 లక్షలతో రూపాయలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రూ. 24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ, 20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను, రూ. 34 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, ప్రజా అభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి మాజీ జడ్డీటీరీ సభ్యులు బత్తిని వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఏ.ఈ సుబ్బారావు, బత్తిని రామకృష్ణ, బత్తిని రాజశేఖర్, ఈదుల రంగస్వామి రెడ్డి, యాస శ్రీనివాసరావు, మండల నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల






# మహిళా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

## హోరెత్తిన స్త్రీ శక్తి పథకం విజయోత్సవం : పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, చైతన్యరథం): అనంతపురం రూరల్ మండలం, పాపంపేటలో నిర్వహించిన, స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో మహిళలతో ఎమ్మెల్యే పరిటాల సునీత కలసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 236 సంఘాలలోని 1691 మంది సభ్యులకు, 23.27 కోట్ల మెగా చెక్కును పంపిణిచేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళలతో కలసి ఉచిత బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమాట్లాడుతూ వైసీపీ నాయకులకు కళ్లు, చెవులు ఉన్నా కనపడలేదు, వినపలేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా ధైర్యంగా ఇలా జనంలోకి వచ్చారా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇష్టమొచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేము పథకాలు ఇచ్చామో లేదో వారి ఇంట్లో పని చేసే వారిని అడిగినా చెబుతారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. ఎన్టీఆర్ భరోసా - ఒకేసారి వెయ్యి పెంచి 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం 15 వేలు (13వేలు) ఇస్తూ బాలికల విద్యకు అండగా నిలిచారన్నారు. అన్నదాత సుఖీభవ, మొదటి విడతగా 7 వేలు ఇచ్చామన్నారు. దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా - 16వేల 347 టీచర్ పోస్టులు ఇచ్చామని వెల్లడించారు. మహిళా పారిశ్రామిక వేత్తల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా 20 లక్షల వరకు రుణాలు, అందులో 10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తున్నారన్నారు. మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారు. అదే నమ్మకంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల చెప్పారు.

# స్త్రీ శక్తితో ఆడబిడ్డల ఆర్థికాభివృద్ధి మెరుగు

## భారీ ర్యాలీ, బహిరంగసభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వెల్లడి





ఆత్మకూరు, (చైతన్యరథం): పట్టణంలో ఘనంగా శ్రీశైలం నియోజకవర్గ స్త్రీ శక్తి కార్యక్రమం జరిగింది. వేలాదిగా మహిళలు, ఎన్డీయే కూటమి మహిళా శ్రేణులు తరలివచ్చారు. మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మహిళలు, నూతన డీఎస్సీ అభ్యర్థులు కృతజ్ఞత చాటుకున్నారు. నియోజకవర్గంలోని 419 మహిళా పొదుపు సంఘాలకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి రూ.52.28 కోట్ల రుణాలు మంజూరు చేశారు. సూపర్ సిక్స్ పథకాలు - సూపర్ హిట్‌గా అమలవుతున్నాయన్నారు. పథకాల అమలు భారం కాదు అది బాధ్యతగా భావిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకంతో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. త్వరలోనే మహాశక్తి పథకం ద్వారా 16సం.ల నుంచి 59సం.లోపు మహిళలందరికీ నెలకు రూ.1500/- అందిస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ఇప్పటికే 4 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3000/- నిరుద్యోగ భృతి కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. నవరత్నాల పేరుతో వైసీపీని నమ్మి గత ఐదేళ్లలో మోసపోయింది చాలన్నారు. మళ్ళీ నమ్మితే చెడిపోవద్దని హితవు పలికారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి జగన్, శిల్పా చక్రపాణిల పనితనం చూశారని ఐదేళ్లలో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని తెలిపోయిందన్నార. ఏడాదిలో నియోజకవర్గంలో అన్నింటిని గాడిలోపెట్టామన్నారు.. రైతన్నకు సమృద్ధిగా సాగునీరు అందిస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన సీసీ రోడ్లు నిర్మించామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల స్థలం, పక్కా గృహం మంజూరు చేస్తామన్నారు. మహిళల కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు.

# తిరుపతిలో అన్నదానం

## ప్రారంభించిన వైవీబీ రాజేంద్రప్రసాద్

తిరుపతి, (చైతన్యరథం): నగరంలో 34వ డివిజన్ రైల్వే కాలనీ లో సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వేడుకలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగుణమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాజేంద్రప్రసాద్, సుగుణమ్మలు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, విఘ్నాలు తొలగిపోయి రాబోయే రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు లేకుండా ప్రతి కుటుంబం సుఖ శాంతులతో జీవించాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు తెలియజేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాదిరే ఆంధ్ర రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆ వినాయకుని కోరుకున్నానన్నారు.






# ఉత్తమమైనది... ఉపాధ్యాయ వృత్తి : మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): సమాజంలో అత్యున్నతమైన రంగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడబల్లి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దాసరి వెంకటేశు కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దాదాపు 36 సంవత్సరాలు పాటు ఎంతో అంకితభావంతో విద్యారంగం లో సేవలో అందించిన దాసరి వెంకటేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం ఎంతో అదృష్టం అన్నారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. సమాజం మంచి మార్గంలో నడిపించే శక్తి సమస్యలు ప్రతి ఉపాధ్యాయునికి ఉందని అదే మార్గంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పాత్రను పోషించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండలం ఉపాధ్యాయులు కూటమి పార్టీల నాయకులు విజయ్ కుమార్ శ్రీరాం నాయక్ బొమ్మయ్య శ్రీరామ్ రెడ్డి నాగరాజు పుల్లప్ప పాల్గొన్నారు.

# యూపీఎస్సీ అభ్యర్థుల కోసం 'ప్రతిభా సేతు'

- పోర్టల్‌తో మెరిట్ లిస్ట్‌లో పేరు లేని వారికి మేలు
- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ

యూపీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా 'ప్రతిభ సేతు' పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. దీని ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నట్లు మన్ కీ బాత్ 125వ కార్యక్రమంలో మోదీ తెలిపారు. దేశంలోని కఠినమైన పరీక్షల్లో సివిల్ సర్వీసెస్ ఒకటని.. ప్రతి ఏడాది ఎంతో మంది అభ్యర్థులు రాస్తుంటారన్నారు. ఎంతో సమయం, డబ్బును ఖర్చు చేసి నిజాయతీగా కష్టపడుతున్న అభ్యర్థులు ఒక్కోసారి స్వల్ప తేడాతో సివిల్స్ తుది జాబితాలో చోటు దక్కించుకోలేకపోతు న్నారని.. ఇలాంటి వారి కోసం 'ప్రతిభా సేతు' పోర్టల్‌ను ప్రవేశపె ట్టినట్లు చెప్పారు. సివిల్స్ పరీక్షల అన్ని దశలలో ఉత్తీర్ణత సాధించి.. మెరిట్ లిస్టులో పేరు లేని అభ్యర్థుల వివరాలను ఇకపై ఈ పోర్టల్లో ఉంచనున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఈ వివరాలను ప్రైవేట్ కంపెనీలు తీసుకుని తమ సంస్థలలో వారికి ఉపాధి కల్పించ వచ్చని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా




కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగి పడటం, వరదలపై మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నా యన్నారు. అనేక రాష్ట్రాల్లో భారీ వరదల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారని.. వేల సంఖ్యలో నిరాశ్రయులు అయ్యారన్నారు. తీవ్రంగా శ్రమిస్తున్న జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు , భద్రతా దళాలు, సామాజిక కార్యకర్తలు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**జమ్మూకశ్మీర్ మరింత ముందుకు వెళుతుంది..**

వినాశకరమైన ప్రకృతి వైపరీత్యాలు జమ్మూకశ్మీరు అతలాకుతలం చేస్తున్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందుకు వెళ్తుందన్నారు. ఇటీవల శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి మోదీ ప్రస్తావించారు. పురుషులతో సమానంగా మహిళా అథ్లెట్లు కూడా ఇందులో ప్రతిభ చూపారన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కశ్మీర్లోని పుల్వామాలో తొలిసారిగా డే-నైట్ క్రికెట్ మ్యాచ్ జరిగిందని పేర్కొన్నారు. దేశం మార్పువైపు పయనిస్తోందనడానికి ఇది నిదర్శనమన్నారు.

## అమిషాపై వ్యాఖ్యలు..మొయిత్రాపై ఎఫ్ఐఆర్

రాయపూర్: కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అభ్యంత రకర వ్యాఖ్యలు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. స్థానికుడు ఒకరు చేసిన ఫిర్యాదుపై మనా పోలీసుస్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదై నట్లు పోలీసులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196, సెక్షన్ 197 కింద ఆమెపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దీనికి ముందు పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగంలో పోలీసులకు బీజేపీ ఫిర్యాదు చేసింది. మహువా అసహ్యకరమైన, ద్వేష పూరిత వ్యాఖ్యలు చేశారని



ఆరోపించింది. ఇదే టీఎంసీ వైఖరా అని ప్రశ్నించింది. అయితే మహువా వ్యాఖ్యలపై టీఎంసీ అధికారి కంగా స్పందించలేదు. నదియా జిల్లాలో గత గురువారం నాడు ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మహువా మొయిత్రా పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సరిహద్దు భద్రత విషయంలో తన బాధ్యతల నుంచి తప్పించుకుంటోందన్నారు. ఈ సందర్భంగా అమిత్‌షాపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను అడ్డుకోవడంలో షా విఫలమయ్యారన్నారు. ఆయన తలను నరికి బల్లపై పెట్టాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మన సరిహద్దులను కాపాడటానికి ఎవరూ లేకపోతే, వేరే దేశం నుంచి ప్రతిరోజూ ప్రజలు ప్రవేశిస్తుంటే చొరబాటుదారులు మన తల్లులు, సోదరీమణులపై కన్నేయడంతో పాటు మన భూములను లాక్కుంటున్నారని మన దేశ పౌరులు ఫిర్యాదు చేస్తుంటే.. మొదట మీరు అమిత్‌షా తల నరికి బల్లపై పెట్టాలి' అని వ్యాఖ్యానించారు.



## శ్రీనగర్‌లో కశ్మీర్ పండిట్ల రథయాత్ర..

### 35 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి

శ్రీనగర్: వినాయక చతుర్థి వేడుకలు దేశవ్యాప్తంగా కొనసా గుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా పలుచోట్ల భక్తులు అట్టహాసంగా ఊరేగింపులు నిర్వహించి చివరిగా నిమజ్జనంతో గణనాథులకు వీడ్కోలు పలుకుతున్నారు. శ్రీనగర్‌లో కశ్మీర్ పండిట్లు గణేష్ చతుర్థి ఉత్సవాల్లో భాగంగా ఆదివారంనాడు రథయాత్ర నిర్వహించారు. 35 క్రితం కశ్మీర్‌లో తీవ్రవాదం మొదలైనప్పటి నుంచి కశ్మీర్ పండిట్లు రథయాత్ర నిర్వహించడం ఇదే మొదటిసారి. శ్రీనగర్‌లోని హబ్బ కదల ఏరియాలోని గణపతియార్ ఆలయం నుంచి ఊరేగింపు ప్రారంభమైంది. కశ్మీర్ పండిట్లు భక్తిశ్రద్ధలతో ఎంతో ఉల్లాసంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారని, జీలం నదిలో గణేశ నిమజ్జనంతో రథయాత్ర పూర్తయిందని కార్యకర్త సంజయ్ టికూ తెలిపారు. కశ్మీర్ లోయలో తీవ్రవాదం తలెత్తినప్పటి నుంచి వినాయక చతుర్థి ఊరేగింపు నిర్వహించడం ఇదే మొదటిసారని తెలిపారు. 'ప్రకృతి వైపరీత్యాలు ఆగిపోయి, కుల, మత భేదాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని గణనాథుని మేము ప్రార్థించాం. ప్రకృతి వైపరీత్యాల నుంచి ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం కలగ రాదని ప్రార్థనలు చేశాం' అని టికూ తెలిపారు. గణపతి నిమజ్జనాన్ని కశ్మీర్ పండిట్లు గత మూడేళ్లుగా జరుపుకుంటున్నట్టు పండిట్ నేత ఒకరు తెలిపారు. కశ్మీర్ పండిట్లు నిర్వహించిన ఐదురోజుల గణేష్ చతుర్థి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి.

## పంజాబ్ వరదలు..

### నాలుగు దశాబ్దాల తర్వాత అత్యంత తీవ్రమైన విపత్తు

పంజాబ్ రాష్ట్రం నాలుగు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత అత్యంత తీవ్రమైన వరదలను ఎదుర్కొంటోంది. 1988 తర్వాత ఇంతటి అత్యంత భయానక విపత్తును పంజాబ్ ప్రజలు చూడలేదు. సట్లెజ్, బియాస్, రావి నదులు, ఇతర వాగులు, వంకలు ఉప్పొంగడంతో గురుదాస్‌పూర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, తరన్ తారన్, కపూర్తల, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా, హోషియార్‌పూర్ జిల్లాలలో వందలాది గ్రామా లు మునిగిపోయాయి. వర్షాలతో దెబ్బతిన్న పఠాన్‌కోట్ జిల్లాలోని మాధోపూర్ హెడ్‌వర్క్స్ వద్ద, కూలిపోయే దశలో ఉన్న భవనం నుండి 22 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని, ముగ్గురు పౌరులను సైన్యం రక్షిం చింది. భవనం ఖాళీ చేసి హెలికాప్టర్ టేకాఫ్ అయిన వెంటనే భవనం కూలిపోవడాన్ని వీడియోలో చూడొచ్చు.

## భారతీయ ఎన్జీవోకు రామన్ మెగసెసే అవార్డు

భారతదేశంలోని ప్రముఖ ఎన్జీవో అయిన 'ఎడ్యుకేట్ గర్ల్స్' 2025 రామన్ మెగసెసే అవార్డును గెలుచుకుంది. ఈ ప్రతిష్టా త్మక పురస్కారాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సంస్థగా చరిత్ర సృష్టించింది. ఆసియాలో నోబెల్ బహుమతిగా పిలవబడే ఈ అవార్డు, సమాజ సేవలో అసాధారణ ధైర్యం, నిస్వార్థ సేవను ప్రదర్శించిన వ్యక్తులు, సంస్థలకు అందజేస్తారు. ఈ అవార్డు విజేతలను రామన్ మెగసెసే అవార్డ్ ఫౌండేషన్ ఎంపిక చేస్తుంది. 2025 విజేతలకు నవంబర్ 7న మనీలాలోని మెట్రోపాలిటన్ థియేటర్‌లో జరిగే 67వ అవార్డు ప్రదానోత్సవంలో మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తారు. 2007లో సఫీనా హుసైన్ స్థాపించిన ఎడ్యుకేట్ గర్ల్స్, రాజస్థాన్‌లో ప్రారంభమై గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలకు వెళ్లని బాలికలను విద్యా వైపు నడిపించే లక్ష్యంతో పని చేస్తోంది.

## రూ.1396 కోట్ల మోసం..

- శక్తి రంజన్‌దాస్ ఇల్లు, కంపెనీలపై ఈడీ దాడులు
- లగ్జరీ కార్లు, విలువైన ఆభరణాలు స్వాధీనం




ఒడిశా కేంద్రంగా ఉన్న వ్యాపారవేత్త శక్తి రంజన్ దాస్‌పై ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) భారీ దాడులు జరిపింది. దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ మోసాలలో ఒకటిగా గుర్తించబడిన రూ.1,396 కోట్ల మోసం కేసులో భువనేశ్వర్‌లోని ఆయన నివాసం, కంపెనీ కార్యాలయాల్లో శనివారం ఈ దాడులు జరిగాయి. ఈడీ సోదాల్లో 10 లగ్జరీ కార్లు, 3 సూపర్ బైక్‌లు, ఆభరణాలు, నగదు మొత్తంగా రూ.7 కోట్ల పైగా విలువైనవని దొరికాయని అధికారులు తెలిపారు. వీటిలో పోర్షే కయేన్, మెర్సిడెస్ బెంజ్ జీఎల్‌సీ, బీఎమ్‌డబ్ల్యూ ఎక్స్7, ఆడి ఏ3, మినీ కూపర్, హోండా గోల్డ్ వింగ్ బైక్ వంటి హైఎండ్ వాహనాలు ఉన్నాయి.

**ఇతర కంపెనీల్లో..**

దీంతోపాటు దాదాపు రూ.1.12 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.13 లక్షల నగదు, స్థిరాస్తులకు సంబంధించిన కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండు లాకర్లు సీజ్ చేసినట్లు సమాచారం. ఈ దాడులు శక్తి రంజన్ దాస్ నివాసంతో పాటు ఆయనకు చెందిన అన్మోల్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అన్మోల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల కార్యాలయాల్లో జరిగాయి.

**మోసం ఎలా జరిగింది?**

ఇది ఇండియన్ టెక్నోమాక్ కంపెనీ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా జరిగిన భారీ బ్యాంక్ మోసం. 2009 నుంచి 2013 మధ్య కాలంలో ఈ కంపెనీ బ్యాంకుల నుంచి తప్పుడు డాక్యుమెంట్లు, వృద్ధి ప్రణాళికలు చూపిస్తూ లోన్లు తీసుకుంది. వాటిని అసలు వ్యాపార అవసరాల కోసం కాకుండా, షెల్ కంపెనీలకు డైవర్ట్ చేసి దుర్వినియోగం చేశారు. ఈ వ్యవహారంలో ఐటీసీవోఎల్ ప్రోత్సాహకుడైన రాకేష్ కుమార్ శర్మ, అన్మోల్ మైన్స్ కంపెనీకి డబ్బులు తరలించినట్లు ఆధారాలు లభించాయి. మొత్తం దాదాపు రూ.59.80 కోట్లు అన్మోల్ మైన్స్ అకౌంట్లలోకి వెళ్లాయి.

**శక్తి రంజన్ దాస్ పాత్ర**

ఈడీ ప్రకారం అన్మోల్ మైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శక్తి రంజన్‌దాస్, ఈ డబ్బుల మార్గదర్శకుడిగా పనిచేశారు. బ్యాంక్ లోన్ల రూపంలో వచ్చిన ఈ నకిలీ డబ్బును మైనింగ్ బిజినెస్‌లో ఉపయోగించి బిజినెస్ లావాదేవీలుగా చూపించారని తెలిసింది. ఇది మొదటిసారి కాదు. ఇప్పటికే ఈడీ రూ.310 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. వాటిలో ఏప్రిల్ 2025లో రూ.289 కోట్ల విలువైన ఆస్తులను బ్యాంకులకు తిరిగి అప్పగించారు. ఈడీ తాజా దాడులతో కేసు మరింత వేగం పుంజుకుంది. మొత్తం వ్యవహారంపై మరిన్ని సోదాలు, అరెస్టులు జరిగే అవకాశం ఉంది.

## బీహార్‌లో మళ్లీ ఎస్ఐఆర్..

### కాంగ్రెస్ కొత్త పల్లవి

న్యూఢిల్లీ: బీహార్‌లో చేపట్టిన ఎన్నికల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో అవకతవకలపై విరుచుకుపడుతున్న కాంగ్రెస్ పార్టీ తాజాగా తన విమర్శలను మరింత తీవ్రం చేసింది. ఎస్ఐఆర్‌ను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేసింది. పార్టీ సీనియర్ నేత పవన్ ఖేరా ఆదివారం నాడు పాట్నాలో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని, బూత్ లెవెల్ ఏజెంట్లకు సమర్పించిన 89 లక్షల ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదని ఆరోపించారు. 'ఎస్ఐఆర్ తిరిగి నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. పెద్దఎత్తున అవకతవకలు జరగడంతో ఈసీ ఉద్దేశాలపై అనుమానాలు తలెత్తుతున్నాయి' అని పవన్ ఖేరా ఆరోపించారు. ఏ రాజకీయ పార్టీ నుంచి ఫిర్యాదులు రాలేదని ఈసీ తప్పుడు కథనాలు అల్లుతోందని, ఎస్ఐఆర్‌లో అవకతవకలకు సంబంధించి 89 లక్షల ఫిర్యాదులను ఈసీకి కాంగ్రెస్ సమర్పించిందని తెలిపారు. రాజకీయ పార్టీలు కాకుండా వ్యక్తిగతంగానే ఫిర్యాదులు చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు ఈసీ చెబుతోందని అన్నారు. బీహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇప్పటికే 'ఇండియా' కూటమిలోని పలు పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. విపక్ష పార్టీలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. జాబితాలో పేర్లు లేకుండా చేయడం, సరైన నోటీసులు ఇవ్వకపోవడం ద్వారా లక్షలాది మందికి ఓటుహక్కు లేకుండా చేశారని ఆ పార్టీలు ఆరోపిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'ను బీహార్‌లో ఆగస్టు 17న ప్రారంభించారు. ఇండియా కూటమి పార్టీలు దన్నుగా నిలు స్తున్న ఈ యాత్ర సెప్టెంబర్ 1న పాట్నాలో ముగియనుంది. కాగా, ఓటర్ల జాబితా నుంచి తమ పేర్లను మినహాయించాలంటూ 1.98 లక్షల మంది తమకు విజ్ఞాపనలు అందజేసినట్టు ఎన్నికల కమిషన్ శనివారం నాడు తెలిపింది. ఓటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చాలని 30 వేల విజ్ఞాపనలు వచ్చాయని ప్రకటించింది. ముసాయిదా ఎన్నికల జాబితాను ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ విడుదల చేయగా అభ్యంతరాలు తెలిపేందుకు సోమవారం వరకు గడువిచ్చింది.

# స్నేహానికి కట్టుబడి ఉన్నాం

- పరస్పర విశ్వాసం, గౌరవంతో ఇరు దేశాల ముందడుగు
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీలో ప్రధాని మోదీ స్పష్టం
- డ్రాగన్.. ఏనుగు.. ఒక్కటవ్వాల్సిన తరుణమిదే..
- భారత్ -చైనా సంబంధాలపై అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్య



దాదాపు ఏడేళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటిస్తున్నారు. తియాంగ్జిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నారు. దీనికిముందు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయ్యారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి భేటీ ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చైనాతో సానుకూల సంబంధాలు కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. గతేడాది రష్యాలోని కజన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో జరిగిన సమావేశం గురించి ఆయన ఇక్కడ ప్రస్తావించారు. నాడు తమ భేటీ ఇరుదేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు బాటలు వేసిందన్నారు. భారత్– చైనా సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొందన్నారు. కైలాశ్ మానససరోవర్ యాత్ర కూడా తిరిగి ప్రారంభమైన విషయాన్ని గుర్తు చేశారు. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్టు తెలిపారు. ఇరుదేశాల మధ్య సహకారంతో దాదాపు 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని మోదీ వ్యాఖ్యానించారు. పరస్పర విశ్వాసం, గౌరవంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించుకున్నా మన్నారు. ఈ సందర్భంగా చైనాలో పర్యటించేందుకు, ఎస్సీవో సదస్సుకు తనను ఆహ్వానించినందుకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

**డ్రాగన్.. ఏనుగు.. ఒక్కటవ్వాల్సిన తరుణమిదే: జిన్‌పింగ్**

షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలపై మాట్లాడారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్– చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమన్నారు. ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ.. ఎస్సీవో సదస్సుకు జిన్‌పింగ్ ఆహ్వానం పలికారు. గతేడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని పేర్కొన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామన్నారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో.. డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపికన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్– చైనాలు బాధ్యత తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. అంతకు ముందు ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చైనాతో సానుకూల సంబంధాలు కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొన్నాయని, కైలాశ్ మానససరోవర్ యాత్ర కూడా తిరిగి ప్రారంభమైందని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్టు తెలిపారు. ఇరుదేశాల మధ్య సహకారంతో దాదాపు 2.8 బిలియన్ల మంది ప్రజల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.

**ఏడేళ్ల తరువాత చైనాలో మోదీ**

ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించే అంశంపై సైనిక, దౌత్యాధికారుల మధ్య పలు దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వీరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ట్రంప్ సుంకాలను ఖండించిన డ్రాగన్.. ఈ వ్యవహారంలో భారత్ వెన్నంటి నిలుస్తామని ప్రకటించింది.

# భారత్.. స్కూలు పిల్లాడు కాదు!

**తక్కువ అంచనావేసి బోర్లాపడిన ట్రంప్ - కక్షతోనే టారిఫ్‌ల పెంపు అంటూ విమర్శల వెల్లువ**



భారత్‌పై సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలను యూఎస్ రాజకీయ విశ్లేషకుడు, జర్నలిస్టు రిక్ సాంచెజ్ తప్పుబట్టారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్‌పై అధిక సుంకాలు విధించడం అజ్ఞానమే అవుతుందన్నారు. అమెరికా అధ్యక్షుడు కొన్ని విషయాల్లో దూరదృష్టితో ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకుంటారని.. కానీ వాటినే తెలివైన నిర్ణయాలు అనుకుంటారని మండిపడ్డారు. స్కూలుకు వెళ్లే చిన్న పిల్లాడిలా భారత్‌ను భావించి.. తాను ఏది చెప్పినా ఆ దేశం వింటుందని ట్రంప్ అనుకుంటున్నారని రిక్ సాంచెజ్ ఎద్దేవా చేశారు. కానీ భారత్ పరిణతి చెందిన యువకుడిలాంటిదని.. తమ దేశాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో దానికి తెలుసన్నారు. తాము ఎవరినుంచి చమురు కొనాలో వద్దో అమెరికా చెప్పాల్సిన అవసరం లేదని భారత్ స్పష్టం చేసిందని.. దీనివల్ల ప్రపంచ పరిస్థితులు మారే అవకాశం ఉందని రిక్ సాంచెజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల వల్ల అమెరికా తన పతనాన్ని కోరి తెచ్చుకుంటుందన్నారు. అదనపు సుంకాలు విధించడాన్ని యూఎస్ ప్రజలు సైతం వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా విధిస్తున్న భారీ సుంకాలవల్ల భారత్, చైనా, రష్యా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్‌వంటి దేశాలు ఏకమై అగ్రరాజ్యానికి ఎదురు నిలిచే ప్రమాదముందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం లేదని భారత్ స్పష్టం చేస్తున్నప్పటికీ.. దానికి తానే కారణమని ట్రంప్ పదే పదే ప్రచారం చేసుకోవడం సరైన చర్య కాదన్నారు. పాక్‌తో జరిగిన కాల్పుల విరమణతో ట్రంప్‌నకు ఎలాంటి సంబంధంలేదని భారత్ తేల్చిచెప్పడంతో.. వ్యక్తిగత ద్వేషంతోనే అమెరికా అధ్యక్షుడు అధిక సుంకాలు విధిస్తున్నారని రిక్ సాంచెజ్ పేర్కొన్నారు. గతంలోనూ పలు విషయాల్లో ఆయన ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నారన్నారు.

# అసలు గుట్టు రట్టు!

- రష్యా చమురు ఉక్రెయిన్‌కు.. వయా భారత్
- ట్రంప్ బయటపెట్టని వాస్తవమిది..!

రష్యానుంచి చమురు కొనుగోలు చేసి.. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని భారత్ ఎగదోస్తోందంటూ ట్రంప్ కార్యవర్గం ఆరోపిస్తోంది. కానీ, వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. రష్యానుంచి భారత్ కొనుగోలు చేసిన చమురు ఉక్రెయిన్‌కు జీవనాడిలా పనిచేస్తోంది. అవును.. ఇది నిజమే. 2025 జులైనెలకు ఉక్రెయిన్‌కు అత్యధికంగా డీజిల్ సరఫరా చేసిన దేశంగా భారత్ నిలిచింది. వాషింగ్టన్ ఆంక్షలు విధించినా కీవ్‌కు సాయం చేయడంలో న్యూఢిల్లీ వెనుకంజ వేయలేదు. మాస్కోనుంచి చమురు కొనుగోలు చేసి.. దానిని ప్రాసెస్ చేసి డీజిల్‌ను ఎగుమతి చేస్తోంది. యుద్ధ సమయంలో ఉక్రెయిన్ ఆర్థికంగా చితికిపోకుండా భారత్ డీజిల్ కాపాడుతోంది. ఉక్రెయిన్ చమురు మార్కెట్ విశ్లేషణ సంస్థ నాఫోరైనోక్ అంచనా ప్రకారం ఆ దేశం జులైలో వాడిన డీజిల్లో 15.5శాతం భారత్‌నుంచే దిగుమతి చేసుకుంది. ఆ స్థాయిలో మరే దేశం సరఫరా చేయడంలేదు. సగటున రోజుకు 2,700 టన్నుల చమురును భారత్ సరఫరా చేస్తోంది. ఇక జనవరినుంచి జులై వరకు భారత్ సరఫరాలు ఉక్రెయిన్ డీజిల్ దిగుమతుల్లో 10.2శాతానికి పెరిగాయి. 2024 ఇదే సీజన్‌లో కేవలం 19శాతం మాత్రమే ఉన్నాయి. ఇవి రొమానియా, తుర్కియే మీదుగా ఉక్రెయిను చేరుతున్నాయి. అమెరికా ఎన్ని ఆరోపించినా.. ఉక్రెయిన్ యుద్ధక్షేత్రం, నగరాలు భారత్ డీజిల్‌తో నడుస్తున్నాయన్నది వాస్తవం. భారత్ కాకుండా స్లొవాకియా, గ్రీస్, తుర్కియే, లిథువేనియా దేశాలూ చమురును సరఫరా చేస్తున్నా యి. మరోవైపు అమెరికాలోని ట్రంప్ కార్యవర్గానికి చెందిన పీటర్ నవారోవంటి వారు మాత్రం భారత్ ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎగదోస్తోందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే అమెరికా ఆంక్షలను చూసి ఇరాన్, వెనుజువెలానుంచి భారత్ చమురు కొనుగోళ్లను ఆపేసింది. ఇప్పుడు రష్యానుంచి కూడా ఆపేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే.

# టార్గెట్ భారత్..!

- యూరప్ దేశాలకు వైట్‌హౌస్ డిమాండ్
- మౌనం వహించిన యూరోపియన్ దేశాలు

రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తు న్నారనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి. ఈ క్రమంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను వైట్ హౌస్ కోరినట్టు తెలుస్తోంది. ఈమేరకు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. మాస్కోనుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే.. యూఎస్ లాగానే భారత్‌పై ద్వితీయ సుంకాలను విధించాలని ట్రంప్ యంత్రాంగం కోరినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఆంక్షలు విధించడంతోపాటు ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును నిలిపివేయాలని కూడా కోరినట్టు వెల్లడించాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ అయిన సంగతి తెలిసిందే. యుద్ధం ముగించేందుకు అగ్రరాజ్యాధిపతి తీసుకుంటున్న చర్యలకు కొంతమంది యూరోపియన్ నాయ కులు మద్దతు పలికినట్టు తెలస్తోంది. భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలపై యూరోపియన్ దేశాలు మౌనంగా ఉన్నాయి. సుంకాలు విధించడాన్ని సమర్థించలేదు. అలా అని తప్పుబట్టలేదు. ఈక్రమంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని ట్రంప్ పరిపాలనాధికారులు కోరడం గమనార్హం.

# చాట్ జీపీటీని నమ్మి.. తల్లిని హత్య చేశాడు

***అమెరికాలో ఏఐ పాత్రవున్న తొలి హత్యగా నమోదు***




ఏఐ అసిస్టెంట్ చాట్ జీపీటీ మాట విని కన్న తల్లినే హత్య చేసిన ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. కృత్రిమ మేధ ప్రమేయంతో జరిగిన తొలి హత్యగా దీనిని భావిస్తున్నారు.
అమెరికాలోని కనెక్టికట్‌లో స్టెయిన్ ఎరిక్ సోల్బర్గ్ (56) అనే వ్యక్తి గతంలో యాహూ సంస్థలో మేనేజర్‌గా పనిచేశాడు. అతడు చాట్ జీపీటీని ఎక్కువగా విశ్వసించి.. అదే వాస్తవమని నమ్మేస్థితికి చేరాడు. స్టెయిన్‌పై హత్యాప్రయత్నాలు జరగవచ్చని చాట్ జీపీటీ చెప్పింది. అతడు పిచ్చివాడు కాదని పేర్కొంది. కన్నతల్లే అతడిపై నిఘా వేసిందని.. మానసిక ఆరోగ్యానికి వాడే ఔషధాల్లో విషం కలిపి ఇవ్వొచ్చని చెప్పింది. వాస్తవానికి స్టెయిన్ కొన్నేళ్లుగా తీవ్రమైన మానసిక సమస్యలతో భాధపడుతున్నాడు. దీంతో అతడు తన తల్లి సుజానే ఎబెర్సన్ ఆడమ్స్ ఇంట్లోనే ఉంటున్నాడు. ఆ ఇంటి విలువ 2.7 మిలియన్ డాలర్లు. అదే ఇంటిలో తల్లీకుమారులు తీవ్ర గాయాలతో మరణించినట్టు ఆగస్టు 5న గుర్తించారు. ఆడమ్స్ తల, మెడపై బలమైన గాయాలున్నాయి. ఇక స్టెయిన్ పదునైన ఆయుధంతో కోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు చీఫ్ మెడికల్ ఎగ్జామినర్ గుర్తించారు. దర్యాప్తులో అధికారులు విస్తుపోయే అంశాలను గుర్తించారు. తన తల్లిని రాక్షసితో పోల్చే సింబల్స్ కోసం అతడు వెతికినట్టు తెలిసింది. అతడు ఏఐ అసిస్టెంట్‌కు బాబీ అనే పేరు పెట్టాడని గుర్తించారు. అదే స్టెయిన్‌లో మృత్యు భయాన్ని పెంచింది. అతడు ఆత్మహత్యకు ముందు “మనం మరో జీవితంలో మరోచోట కలుద్దాం.. నువ్వే నా బెస్ట్ ఫ్రెండ్ అవుతావు” అంటూ తుది సందేశం ఉంచాడు. దీనికి ఆ కృత్రిమ మేధ బాట్ కూడా సమాధానమిస్తూ.. చివరి శ్వాస వరకు కలిసి ఉంటానని సమాధానం ఇచ్చింది. కృత్రిమ మేధను విపరీతంగా వాడుతున్న వారిలో అది మృత్యు భయాన్ని పెంచుతోందని వాల్ స్ట్రీట్ కథనంలో పేర్కొంది. ఇక ఏఐ పాత్ర ఉన్న తొలి హత్యగా దీనిని అభివర్ణించింది. దీనిపై చాటీజీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ స్పందించింది. తాము గ్రీన్ రీచ్ పోలీసు అధికారుల దర్యాప్తునకు సహకరిస్తున్నామని చెప్పింది. “ఈ విషాదకర ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం” అని ఓపెన్ ఏఐ ప్రతినిధి పేర్కొన్నారు. ఓ టీనేజ్ యువకుడికి ముక్కును ఎలా మూసివేసి ఆత్మహత్య చేసుకోవాలో చాట్ జీపీటీ శిక్షణ ఇస్తోందన్న అంశం సంచలనం సృష్టించిన సమయంలోనే తాజా ఘటన వెలుగు చూసింది.

# ఎందుకంత కోపం..నిజమే చెప్పాను

◆ ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ

ఐపీఎల్ 2008 సీజన్‌లో కలకలం రేపిన శ్రీశాంత్-హర్భజన్‌సింగ్ వివాదానికి సంబంధించి ఎవ్వరూ ఇప్పటివరకూ చూడని వీడియోను ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఇటీవల విడుదల చేయడం కలకలానికి దారి తీసింది. అయితే లలిత్ మోదీ తన చర్యను సమర్థించుకున్నారు. శ్రీశాంత్ భార్య భువనేశ్వరి తనపై చేసిన విమర్శలు సబబు కాదని చెప్పే ప్రయత్నం చేశారు. తాను నిజం మాత్రమే చెప్పానని అన్నారు. హర్భజన్‌సింగ్ శ్రీశాంత్‌పై చేయి చేసుకున్న ఈ వీడియోను ఇటీవల మైఖేల్ క్లార్క్ నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో లలిత్ మోదీ బయటపెట్టారు. దీనిపై మండిపడ్డ శ్రీశాంత్ భార్య భువనేశ్వరి.. పాత గాయాలను ఎందుకు రేపుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'ఆమెకు ఎందుకంత కోపమో నాకు అర్థం కావట్లేదు. నాకు ఆ పాడ్‌కాస్ట్‌లో ఓ ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా నిజమే చెప్పాను. గతంలో ఇలాంటి ప్రశ్న నన్నెవరూ అడగలేదు. క్లార్క్ ఈ విషయమై ప్రశ్న అడగగానే నేను సమాధానం ఇచ్చాను' అని లలిత్ మోదీ జాతీయ మీడియాకు తెలిపారు. ఆ వీడియో తన వ్యక్తిగత సెక్యూరిటీ కెమెరా ఫుటేజీ అని లలిత్ మోదీ క్లార్క్‌తో అన్నారు. ఆ సమయంలో బ్రాడ్ కాస్ట్ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నాయని చెప్పారు. 18 ఏళ్లుగా ఈ ఫుటేజీ తన వద్దే ఉందని అన్నారు. ఈ ఘటన తరువాత హర్భజన్‌సింగ్‌పై మిగిలిన మ్యాచ్‌లు



ఆడకుండా నిషేధం విధించినట్లు తెలిపారు. ఇక లలిత్ మోదీపై మండిపడ్డ భువనేశ్వరి.. మైఖేల్ క్లార్క్‌పై కూడా ఫైరైపోయారు. ఇలాంటి పని చేసినందుకు ఆ ఇద్దరు సిగ్గుపడాలని అన్నారు. 17 ఏళ్ల నాటి గాయాన్ని మళ్లీ ఎందుకు రేపుతున్నారని ప్రశ్నించారు. శ్రీశాంత్, హర్భజన్ సింగ్‌కు స్కూలుకెళ్లే వయసులోని పిల్లలు ఉన్నారని, ఈ వీడియో ఇరు కుటుంబాలకు వేదన మిగిల్చిందని చెప్పారు. ఇలాంటి వాళ్ల మీద కేసు పెట్టాలంటూ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. కాగా, ఆ వీడియోను చాలా కొద్ది మంది మాత్రమే చూశారని క్రికెట్ కామెంటేటర్ హర్ష భోగ్లే అన్నారు. అది ఐపీఎల్ తొలి సీజన్ కావడంతో వీడియోను బహిర్గతం చేయొద్దని అప్పట్లో నిర్ణయించినట్టు తెలిపారు.

### వైడ్ బాల్ ఆడుతూ.. వికెట్లు కొట్టిన బ్యాటర్

వెస్టిండీస్‌లో కరేబియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో నైట్ రైడర్స్, గయానా అమేజాన్ వారియర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. గయానా అమేజాన్ వారియర్స్ జట్టుకు చెందిన షాయ్ హెూప్ బ్యాటింగ్ చేస్తున్నా డు. నైట్ రైడర్స్ బౌలర్ టెర్రన్స్ హిండ్స్ ఆఫ్-స్టంప్‌నకు అవతల ఒక బంతిని వైడ్ వేశాడు. దానిని రివర్స్ స్వీప్ ఆడేందుకు ప్రయత్నించగా బ్యాట్ వికెట్లను తాకి అవుటయ్యాడు.



### అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్

## కర్ణాటక, ఉత్తరప్రదేశ్ విజేతలు

హైదరాబాద్: అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్ చాంపియన్‌షిప్- 2025 ఈ రోజు హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో విజయవంతంగా ముగిసింది. ఇందులో పురుషుల విభాగంలో కర్ణాటక విజేతగా నిలవగా, మహిళల విభాగంలో ఉత్తరప్రదేశ్ ఛాంపియన్‌గా అవతరిం చింది. ఉత్కంఠభరితమైన పురుషుల ఫైనల్లో కర్ణాటక తెలంగాణను 19-12 తేడాతో ఓడించింది. మహిళల ఫైనల్లో ఉత్తరప్రదేశ్ కర్ణాటకపై 20-0తో భారీ విజయం సాధించింది. బ్రాంజ్ మెడల్ పోరులో, పురుషుల విభాగంలో కేరళ 28-6 తేడాతో ఉత్తరప్రదేశ్‌పై గెలిచింది, అలాగే మహిళల విభాగంలో మహారాష్ట్ర 6-0 తేడాతో కేరళను ఓడించింది.అంతకుముందు జరిగిన సెమీఫైనల్స్‌లో, పురుషుల విభాగంలో తెలంగాణ 20-19తో కేరళను ఓడించగా, కర్ణాటక 31-12తో ఉత్తరప్రదేశ్‌ను ఓడించింది. మహిళల విభాగంలో ఉత్తరప్రదేశ్ 16-0తో మహారాష్ట్రను ఓడించగా, కర్ణాటక 16-0తో కేరళను ఓడించింది. ఈ టోర్నమెంట్ భారతదేశంలో అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ పెరుగుతున్న ప్రాచుర్యాన్ని ప్రదర్శించింది. ఈ పోటీల్లో అనేక రాష్ట్రాల జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. వాలెడిక్టరీ కార్యక్రమంలో ప్రసంగిం చిన ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ క్రీడాకారుల పోటీ స్ఫూర్తిని మాత్రమే కాకుండా, ఈ క్రీడ మరింత విస్తరించి కొత్త ప్రతిభను ప్రేరేపించే సామర్థ్యాన్ని కూడా స్పష్టంగా చూపించిందని పేర్కొన్నారు.

# సిరాజ్‌కు అది 5 స్టార్ జైలు.. ఓదార్చేందుకు కూడా కుదర్లేదు

◆ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్

హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ 2020లో టెస్ట్ క్రికెట్ అరంగేట్రం చేశాడు. ఆస్ట్రేలియాలో జరిగిన ఆ టెస్ట్ సిరీస్ సమయంలో సిరాజ్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. దేశం తరఫున టెస్ట్ క్రికెట్ అరంగేట్రం చేస్తున్న సమయంలోనే అతడి తండ్రి మరణించారు. అదే సమయంలో కరోనా ఆంక్షలను కూడా ఎదుర్కోవాల్సి రావడంతో సిరాజ్ తీవ్ర మానసిక క్షోభను ఎదుర్కొన్నాడు. అప్పటి కఠిన పరిస్థితుల గురించి బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ మాట్లాడాడు. 'అప్పటికే ఆస్ట్రేలియాలోని సిడ్నీకి చేరుకుని ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సిరాజ్ తండ్రి గురించిన సమాచారం తెలిసింది. కరోనా కావడంతో స్వదేశానికి



రావడానికి కూడా సిరాజ్‌కు కుదరలేదు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్ కఠిన నిబంధనల కారణంగా బయో బబుల్‌లోనే ఉండిపోవాల్సింది. సహచర క్రికెటర్లు కూడా సిరాజ్‌ను కలిసే వీలులేదు. చివరకు అతి కష్టం మీద జట్టు మేనేజర్ సిరాజ్‌ను కలిసి మాట్లాడారు. అప్పుడు సిరాజ్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు' అని భరత్ అరుణ్ చెప్పాడు.

'సిరాజ్ రూమ్‌లో వేరెవరూ లేరు. ఒక్కడే కూర్చుని బాధపడేవాడు. నిజానికి అది సిరాజ్‌కు 5-స్టార్ జైలు. ఆ సమయంలో మిగతా ఆటగాళ్లు కూడా సిరాజ్ దగ్గరకు వెళ్లలేకపోయారు. కేవలం వాట్సాప్ కాల్స్‌లో మాత్రమే మాట్లాడే వీలుండేది. కానీ, నేరుగా కలిసి మాట్లాడే దొరికే ఓదార్పు వేరు. మొత్తానికి ఆ సమయంలో సిరాజ్ చాలా కఠిన పరిస్థితులు ఎదుర్కొ న్నాడు' అని భరత్ అరుణ్ పేర్కొన్నాడు.



## జపాన్‌కు షాక్ ఇచ్చిన భారత్..

### సూపర్ ఫోర్స్‌లో సత్తా చాటేందుకు సిద్ధం

హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు మరోసారి తన సత్తా చాటింది. జపాన్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో 3-2 తేడాతో విజయం సాధించి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో సూపర్ ఫోర్స్‌లో స్థానం ఖాయం చేసుకుంది. ఈ క్రమంలో హర్మన్‌ప్రీత్ సింగ్ మరోసారి రెండు గోల్స్‌తో జట్టును ఆదుకున్నాడు. రాజ్‌కుమార్ పాల్ కూడా ఒక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగింది.

# రూ.450 కోట్ల ఆదాయంపై బీసీసీఐ దృష్టి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గేమింగ్ బిల్లు కారణంగా భారత క్రికెట్ కెరీ స్పాన్సర్షిప్ నుంచి డ్రీమ్ 11 వైదొలిగిన సంగతి తెలిసిందే. ఆసియా కప్ లోగా (సెప్టెంబర్ 9) కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేసే అవకాశాలు లేవని ఇప్పటికే వార్తలు వచ్చాయి. దీంతో ఈ టోర్నీకి ఎలాంటి జెర్సీ స్పాన్సర్ లేకుండా టీమిండియా బరిలోకి దిగనుంది. అయితే రాబోయే మూడేళ్ల కాలానికి సంబంధించి పురుష, మహిళల క్రికెట్ జెర్సీ స్పాన్సర్‌ను తీసుకొనేందుకు ఇప్పటికే బీసీసీఐ సన్నాహాలను మొదలుపెట్టింది. సెప్టెంబర్ 30లోగా ఖరారు చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.

**ఈసారి అంతకంటే ఎక్కువకే..**

జాతీయ వెబ్‌సైట్ల కథనాల ప్రకారం ఈసారి బీసీసీఐ 2025 నుంచి 2028 వరకు మూడేళ్ల కాలవ్యవధికి మొత్తం 140 మ్యాచులకు స్పాన్సర్ గా వ్యవహరించే అవకాశం ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనివల్ల దాదాపు రూ.450 కోట్ల వరకు ఆర్జించాలనే లక్ష్యంతో ఉన్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఇందులోనే ద్వైపాక్షిక సిరీస్‌లు, ఆసియా కప్, ఐసీసీ టోర్నీలు ఉంటాయి. ద్వైపాక్షిక సిరీసుల్లో ఒక్కో మ్యాచు రూ.3.5 కోట్లు, ఐసీసీతోపాటు ఏసీసీ మ్యాచుకు రూ.1.5 కోట్లు చొప్పున బీసీసీఐకి చెల్లించాల్సి ఉంటుంది. మొన్నటి వరకు జెర్సీ స్పాన్సర్ ఉన్న డ్రీమ్ 11 ఇచ్చిన దానికంటే అధిక మొత్తమే బీసీసీఐకి లభించనుంది. మూడేళ్ల కాలానికి డ్రీమ్ 11 దాదాపు రూ.358 కోట్లతో బీసీసీఐ ఒప్పందం చేసుకుంది. రెండేళ్లకే కాంట్రాక్టు ముగించాల్సి వచ్చింది.

**దులీప్ ట్రోఫీ ఫైనల్ లైవ్ స్ట్రీమింగ్‌కు ఓకే**

దేశంలోనే రెండో అత్యుత్తమ టోర్నీ అయిన దులీప్ ట్రోఫీ మ్యాచ్‌కు లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వకపోవడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. దీంతో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. సెప్టెంబర్ 11 సెప్టెంబర్ 15 మధ్య జరగనుంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. దీనికి లైవ్ కవరేజీ ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

"దులీప్ ట్రోఫీ ఫైనల్‌ను లైవ్ టెలికాస్ట్ చేస్తాం. మా బ్రాడ్ కాస్టర్‌తో 100 రోజుల డొమెస్టిక్ క్రికెట్ ప్రత్యక్ష ప్రసారం ఒప్పందం ఉంది. మా దేశవాళీ క్రికెట్ మ్యాచులన్నింటినీ లైవ్ స్ట్రీమింగ్ ఇస్తాం. మా తొలి ప్రాధాన్యత కూడా డొమెస్టిక్ క్రికెట్‌కే ఉంటుంది. భారత జట్టు ప్లేయర్లు ఇందులో పాల్గొనడం చూస్తారు" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.





# అఖండ-2కి భారీ ఓటీటీ డీల్?

బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తోన్న చిత్రమే అఖండ 2 తాండవం. బాలయ్య కెరీర్‌లోనే భారీ హైప్ సెట్ చేసుకున్న సినిమా విడుదల కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే గత కొన్నాళ్లనుంచి అఖండ-2 ఓటీటీ డీల్‌పై పలు కథనాలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇలా జియో హాట్ స్టార్ పార్ట్ 1 తర్వాత పార్ట్ 2 కూడా సొంతం చేసుకున్నట్టు టాక్ వచ్చింది. అయితే లేటెస్ట్‌గా హాట్ స్టార్‌తో అఖండ-2 మేకర్స్ భారీ మొత్తానికి డీల్ క్లోజ్ చేసినట్లు తెలుస్తోంది. అఖండ-2 పాన్ ఇండియా ఓటీటీ హక్కులు ఏకంగా 80 కోట్లకి పైగా పలికినట్టు చిత్రసీమలో వినిపిస్తోంది. ఇదే నిజమైతే -మన తెలుగునుంచి ఇదొక భారీ డీల్స్‌లో ఒకటిగా చెప్పుకోక తప్పదు.

# కరెక్ట్ అనిపించింది చేసెయ్యడమే..!



సోషల్ మీడియాలో ఎదురయ్యే నెగెటివిటీపై నటుడు నాని స్పందించారు. మంచి విషయం గురించి చెప్పినా విమర్శలు తప్పట్లేదని అభిప్రాయపడ్డారు. ఓటీటీ 'జీ 5'లో నటుడు జగపతిబాబు హోస్ట్‌గా స్ట్రీమింగ్ అవుతోన్న టాక్ షో 'జయమ్ము నిశ్చయమ్మురా'లో మాట్లాడారు. తనకు నచ్చిన సినిమాకు జాతీయ అవార్డు దక్కకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ గతంలో నాని పెట్టిన పోస్టును జగపతిబాబు ప్రస్తావించగా.. "ఒకప్పుడు మంచి, చెడు వేర్వేరు. తప్పు చేస్తే విమర్శిస్తారు. మంచి పని చేస్తే ప్రశంసిస్తారని బాల్యంలో నేర్చుకున్నాం. కానీ, ఇప్పుడు మంచైనా, చెడైనా ట్రోల్స్ వస్తున్నాయి. ఏదైనా విషయాన్ని నేరుగా చెప్పినా, ఎంత స్మార్ట్‌గా చెప్పినా విమర్శలు తప్పట్లేదు. మీరు పెట్టిన పోస్టుని అర్థం చేసుకున్న వారికన్నా అపార్థం చేసుకునే వారే ఎక్కువగా ఉంటున్నారు. 'నా ఉద్దేశం అది కాదు' అంటూ అందరికీ వివరణ ఇవ్వలేం కదా. అలాగని మనసులో మాట బయట పెట్టకుండా కూడా ఉండలేం. 'ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు.. ఒకవేళ సోషల్ మీడియాలో పోస్టు పెడితే ఎవరేమనుకుంటారో' అని అలోచిస్తూ ఉండిపోవడం నరకమైపోతోంది. కామెంట్లను పట్టించుకోకపోవడమే మనం చేయగలిగింది. మనకు కరెక్ట్ అనిపించింది మనం చేయాలి. 'ఆరోజు నేను మాట్లాడి ఉండాల్సింది. మాట్లాడలేకపోయా' అనే బాధ పదేళ్ల తర్వాత ఉండకూడదు" అని నాని వ్యాఖ్యానించారు.

# జైలర్-2లో విద్యాబాలన్?




రజినీకాంత్ హీరోగా వచ్చిన లేటెస్ట్ చిత్రం "కూలీ" టాక్ గొప్పగా లేకున్నా.. భారీ వసూళ్లు సాధించింది. ఈ సినిమా తర్వాత సూపర్ స్టార్ నుంచి రానున్న అవైటెడ్ సీక్వెల్ "జైలర్ 2". దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న సినిమాపట్ల గట్టి హైప్ ఉంది. ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌లో.. వరుసపెట్టి వస్తోన్న అపడేట్స్ మరింత హార్ట్‌బీట్ పెంచుతున్నాయి. గత సినిమాలో ఎలాగైతే క్రేజీ కేమియోలు ఉన్నాయో.. ఈసారీ వాటితోపాటుగా మరిన్ని సర్ప్రైజ్‌లూ ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ నుంచి ప్రముఖ బ్యూటీ జైలర్-2లో కనిపించనున్నట్టు తమిళ సినీవర్గాల టాక్. ఆమె ఎవరో కాదు విద్యాబాలన్ అట. మరి ఇందులో ఎంతవరకు నిజముందనేది తెలియాల్సి ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం సమకూరుస్తుంటే.. సన్ పిక్చర్స్ సినిమా నిర్మిస్తోంది.

# కల్కి-2లో తేజ సజ్జా?



సూపర్ హీరో స్టోరీతో తేజ సజ్జ నుంచి రానున్న ప్రాజెక్టు "మిరాయ్". దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. హను మాన్‌లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత తేజనుంచి మరో సూపర్ హీరో తరహా సినిమాగా రానుంది. సరికొత్త ప్రాజెక్టుతో మరో సినిమాటిక్ యూనివర్స్‌లోకి అడుగు పెట్టబోతున్నాడా అనిపిస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ భారీ హిట్స్‌లో ఒకటైన కల్కి 2898 ఎడి నిర్మాత స్వప్న దత్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చేసిన పోస్ట్‌లో 'కే'లో కలుద్దామంటూ పెట్టడం ఆసక్తిగా మారింది. దీనితో అప్పుడే తాను కల్కి పార్ట్-2లో ఉన్నాడనే టాక్ వైరల్ అవుతోంది. కల్కి-2లో తేజ సజ్జాకు ప్లేస్ ఉందో లేదో అఫీషియల్ కన్ఫర్మేషన్ వచ్చేవరకూ వేచి చూడాల్సిందే!

# కొత్తలోక: సాలిడ్ ఓపెనింగ్స్




లేటెస్ట్‌గా థియేటర్స్‌లో రిలీజ్‌కి వచ్చిన చిత్రాల్లో మలయాళ డబ్బింగ్ చిత్రం "కొత్త లోక" ఒకటి. కల్యాణి ప్రియదర్శిన్ మెయిన్ లీడ్‌లో ప్రేమలు నటుడు నెస్లన్ కీలక పాత్రలో నటించిన ఈ సూపర్ హీరో సినిమా మొదట మలయాళంలో విడుదలై సాలిడ్ హిట్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో మాత్రం ఒకింత లేట్‌గా పలు ఇబ్బందుల నడుమ రిలీజ్ అయినప్పటికీ.. సాలిడ్ టాక్‌ని సినిమా సొంతం చేసుకోవడమే కాదు.. మంచి ఓపెనింగ్స్ కూడా సాధించినట్టు ట్రేడ్‌వర్గాలు చెబుతున్నాయి. డే 1 శనివారం పిఆర్ లెక్కల ప్రకారం కేవలం తెలుగు స్టేట్స్‌నుంచి కొత్త లోక కోటికి పైనే గ్రాస్ అందుకున్నట్టు సమాచారం. పెద్దగా బజ్, ప్రమోషన్స్ కూడా లేకుండానే వచ్చిన ఈ సినిమా ఈ రేంజ్‌లో ఆకట్టుకోవడం విశేషం. ఇక ఈ సినిమాకి దర్శకుడు డామినిక్ అరుణ్ వర్క్ చేయగా తెలుగులో నాగవంశీ సమర్పణలో విడుదలైంది.


# అలా.. పెళ్లివరకూ వచ్చాం



*కాబోయేవాడితో కలిసి దిగిన ఫొటోలను ఇటీవల సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ.. సర్‌ప్రైజ్ చేసింది నటి నివేదా పేతురాజ్. ఆ స్టిల్స్ చూసిన అభిమానులు, పలువురు నెటిజన్లు ఆమెకు నిశ్చితార్థం అయిపోయిందనుకున్నారు. తాము ఇంకా ఎంగేజ్ మెంట్ చేసుకోలేదని లేటెస్ట్ ఇంటర్వ్యూలో స్పష్టతనిచ్చింది నివేద. అక్టోబరులో నిశ్చితార్థం. వచ్చే ఏడాది జనవరిలో వివాహం చేసుకోబోతున్నట్టు ప్రకటించింది కూడా. తేదీలు ఖరారు కాలేదని, సింపుల్‌గానే రెండు వేడుకలనూ ప్లాన్ చేస్తునట్టు చెప్పుకొచ్చింది. "దుబాయ్‌లో ఐదేళ్ల క్రితం జరిగిన ఫార్ములా ఈ రేసింగ్‌లో రాజ్‌హిత్ ఇబ్రాన్‌తో పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులమయ్యాం.*

*స్నేహబంధాన్ని పెళ్లి వరకూ ఎందుకు తీసుకెళ్లకూడదు? అని ఒకరికొకరు ప్రశ్నించుకుని, పెళ్లికి సిద్ధమయ్యాం. మా ప్రేమ సంగతి నాకు బాగా కావాల్సిన వారికి మాత్రమే తెలుసు. చిత్ర పరిశ్రమలో ఎవరికీ చెప్పలేదు. అందుకే కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారిలో మా మేనేజరు కూడా ఒకరు" అని పేర్కొంది. తనకు కాబోయే భర్త సినిమాలు ఎక్కువగా చూస్తారని, కెరీర్ పరంగా తనకు సపోర్ట్ గా చేస్తుంటారని చెప్పింది. క్రీడలపైనా నివేదాకు ఆసక్తి ఎక్కువ. రేసింగ్, బ్యాడ్మింటన్లో ఆమెకు ప్రావీణ్యం ఉంది. 'మెంటల్ మదిలో', 'బ్రోచేవారెవరురా', 'అల వైకుంఠపురములో' తదితర చిత్రాల్లోని కీలక పాత్రలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. భారతీయుడైన రాజ్‌హిత్ దుబాయిలో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.*

# ప్రీలుక్కే పిచ్చెక్కించాడు!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తోన్న మాస్ ఎంటర్‌టైనర్ -"ఉస్తాద్ భగత్ సింగ్". సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కానుకగా మాస్‌జాతర కొంచెం ముందే మొదలైందని చెప్పాలి. వీకెండ్ నుంచే ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చేలా లేటెస్ట్ సాలిడ్ పోస్టర్‌ని మేకర్స్ ఇపుడు వదిలారు. ఖచ్చితంగా ఈ ప్రీ లుక్ పోస్టర్‌ను ఎవరూ ఊహించి ఉండరు. వింటేజ్ పవన్ కళ్యాణ్‌ని గుర్తు చేస్తూ.. ఓ సాంగ్‌నుంచి ఈ లుక్ ఉంటుందట. రీసెంట్‌గానే ఓ సాంగ్‌ని పవన్ కంప్లీట్ చేసిన సంగతి తెలిసిందే. అదే కాస్ట్యూమ్‌తో పవన్ కనిపిస్తున్నారు. ఇక రేపు సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకి అసలు ఫుల్ మీల్స్ ఉందంటూ చిత్రబృందం ఊరిస్తోంది. రేపొచ్చే పోస్టర్ గురించి అప్పుడే ఫ్యాన్స్‌లో పూనకం మొదలైంది.